

## అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం అందించాలి

■ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ■ ఇంద్రవెల్లి, ఉట్నూర్ పోలీస్ స్టేషన్ల తనిఖీ ■ నాగోబాను దర్శించుకున్న ఎస్పీ


# ప్రభాత సమాచారం

https: epaper.
prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ గురువారం | 20 మార్చి 2025 | ■ 12 పేజీలు




# అభివృద్ధి మాట.. సంక్షేమ బాట

■ రాష్ట్ర బడ్జెట్‌పై మిశ్రమ స్పందన
■ జిల్లా ప్రాజెక్టులకు కేటాయింపులు ఇలా..
■ సంక్షేమానికి పెద్దపీట అంటున్న కాంగ్రెస్
■ ప్రాణహిత- చేవెళ్ల'కు రూ.32.2 కోట్లు..
■ మిగతా ప్రాజెక్టులకు అరకొర నిధులు
■ సంక్షేమ పథకాలపైనే ప్రభుత్వం దృష్టి
■ ఇందిరాగిరి జల వికాసంతో పథకం ద్వారా పోడు రైతులకు లబ్ధి
■ విద్య, వైద్యం, పరిశ్రమల ఊసే లేదు
■ మంచిర్యాల నగరాభివృద్ధికి ఊరట..

వివరాలు 10లో

ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క బుధవారం అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన ఆశల బడ్జెట్‌పై ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వాసుల్లో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కొన్నింట్లో మోదం.. మరి కొన్నింట్లో ఖేదం అన్న చందంగా బడ్జెట్ ఉందని జిల్లా వాసులు అంటున్నారు. బడ్జెట్‌పై అధికార పార్టీ నేతలు ప్రశంసలు కురిపిస్తుంటే ప్రతిపక్షాలు విమర్శలు కురిపిస్తున్నాయి. పెండింగ్‌లో ఉన్న అనేక ప్రాజెక్టులు, అభివృద్ధి పనులు సహా ఆదివాసీలు, గిరిజనుల సంక్షేమం ముందుకు సాగుతుందన్న ఆశాభావం జిల్లా వాసుల్లో వ్యక్తమవుతున్నది. బడ్జెట్ వ్యవసాయం, సాగునీటిపారుదల విద్య, వైద్యం, అటవీ గ్రామీణాభివృద్ధి, పట్టణాభివృద్ధి వంటి రంగాలకు ఊతం ఇస్తుందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈసారి బడ్జెట్‌లో రూ.17వేల కోట్లకు పైగా నిధులు కేటాయించడంతో ఉమ్మడి ఆదిలాబాద్ గిరిజనంలో హర్షం వ్యక్తమవుతున్నది. సాగునీటి ప్రాజెక్టులకు బడ్జెట్‌లో భారీ మొత్తంలో ప్రవేశపెట్టిన నేపథ్యంలో సాగునీటి రంగానికి పెద్దపీట వేసిన నేపథ్యంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులకు మోక్షం కలుగుతుందన్న జిల్లా వాసుల్లో ఉంది.

*- ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి*



# పదికి సన్నద్ధం

వివరాలు 11లో

■ ప్రభాత సమాచారం, ముధోల్

■ పది పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి
■ రేపటి నుంచి పరీక్షలు ప్రారంభం
■ పరీక్ష కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించిన విద్యాశాఖ అధికారులు
■ వంద శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా విద్యాశాఖ కసరత్తు
■ భయం వీడితేనే విజయం

ఈ నెల 21 నుండి జరగబోయే పదో తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. 21 నుంచి ఏప్రిల్ 4వ వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. ఇందుకు విద్యార్థులకు అసౌకర్యం కలుగకుండా ముందస్తు చర్యలు తీసుకున్నారు. పరీక్ష నిర్వహకులు అప్రమత్తంగా ఉండి ఎటువంటి సంఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లు ఆదేశాలు జారీ చేశారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో గుంపులుగా తిరగడానికి అనుమతి లేదన్నారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో ఎలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలు, మైకులకు, డీజేలతో, ఊరేగింపులకు, ధర్నాలకు, ప్రచారాలకు అనుమతులు లేవని ఉమ్మడి జిల్లా ఎస్పీలు తెలిపారు.

## ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించే బడ్జెట్



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి బుధవారం ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ తెలంగాణ ప్రాంత ప్రజల అవసరాలు, ఆంకాంక్షలను ప్రతిబింబించేలా ఉందని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అభిప్రాయపడ్డారు. అసరం మేరకు కేటాయింపులు చేయడం హర్షణీయమన్నారు.

## సీసీఐ పునరుద్ధరణపై ప్రకటన చేయాలి

■ జిల్లా అభివృద్ధిపై స్థానిక బీజేపీ ఎంపీ, ఎమ్మెల్యేలకు ఏమాత్రం చిత్త శుద్ధి లేదు..
■ సీసీఐ పునరుద్ధరణపై ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే ప్రకటన చేయాలి
■ మాజీ మంత్రి జోగురామన్న - 4లో

## గవర్నర్ దత్తత తీసుకున్న బుర్కి గ్రామాభివృద్ధికి కృషి



■ ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా
■ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రామస్తులకు దుప్పట్లు, విద్యార్థులకు యూనిఫాంల పంపిణీ

బుర్కి గ్రామాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని కలెక్టర్ రాజర్షి షా అన్నారు. గవర్నర్ దత్తత తీసుకున్న ఈ గ్రామాన్ని బుధవారం ఆయన సందర్శించారు. తొలుత అంగన్వాడీ కేంద్రానికి చేరుకుని లబ్దిదారులకు అందిస్తున్న పోషకాహారం వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రామస్తులకు దుప్పట్లు, విద్యార్థులకు యూనిఫాం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అంకోలి నుంచి గ్రామం వరకు ఆరు కిలోమీటర్ల మేర రహదారి నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు.

వివరాలు 3లో



### పోలీసు సిబ్బంది సమస్యల

# పరిష్కారానికే 'పోలీస్ దర్బార్'

▪ విధుల్లో నిర్లక్ష్యం వద్దు అందరం సమన్వయంతో కలిసి పని చేద్దాం ▪ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



**మంచిర్యాల, మార్చి 19 (ప్రభాత సమాచారం)**
రామగుండం కమిషనరేట్ ఏఆర్ సిబ్బంది, అధికారులకు రామగుండం కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేంకు కమిషనరేట్ హెడ్ క్వార్టర్స్‌లో బుధవారం 'దర్బార్' కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి సీపీ హాజరై ఏఆర్ పోలీస్ అధికారులు, సిబ్బందితో మాట్లాడి సమస్యలను, వినతులను అడిగి తెలుసుకొని సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఏలాంటి సమస్య ఉన్న దర్బార్‌లో చెప్పడం ఇబ్బందిగా ఉంటే ఆఫీస్‌కు వచ్చి నేరుగా కలిసి చెప్పవచ్చన్నారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ మనమందరం ఒక కుటుంబం. అందరం సమన్వయంతో క్రమ శిక్షణ, ప్రణాళికబద్దంగా విధులను నిర్వర్తించాలని రామగుండం కమిషనరేట్‌కు మంచిపేరు తీసుకురావాలన్నారు. సిబ్బంది క్రమశిక్షణతో, మంచిప్రవర్తనతో విధులు నిర్వర్తించినప్పుడు అధికారులు తమ వెంట ఉంటామన్నారు. సిబ్బందికి చేయవలసిన విధులు, చేయకూడని పనుల గురించి పలు సూచనలు చేశారు. చెడు వ్యసనాలకు, చెడు స్నేహాలకు అలవాటు పడి, విధులలో నిర్లక్ష్యం వహించినట్లైతే, పోలీస్ శాఖ ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా ప్రవర్తించిన శాఖ పరమైన చర్య తీసుకోవడం జరుగుతుందన్నారు. పోలీస్ శాఖ, యూనిఫామ్ మీద గౌరవం ఉంటే చట్ట వ్యతిరేకమైన పనుల మీద ఆలోచన రాదన్నారు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని దీంతో మానసిక శారీర ఒత్తిడి నుండి దూరం కావచ్చన్నారు. వ్యక్తిగత కారణాలతో ఎదురయ్యే మానసిక ఒత్తిళ్లు చాలా ప్రమాదకరమని కొన్ని సందర్భాల్లో ఈ ఒత్తిళ్ల కారణంగా ఆరోగ్య సమస్యలు ఎదుర్కొవాల్సి వస్తుందన్నారు. కొన్ని సందర్భాల్లో ఒత్తిళ్లు తట్టుకోలేక క్షణికావేశంలో తప్పుడు నిర్ణయాలు తీసుకునే ముందు మీ కుటుంబ గురించి ఆలోచించాలని సూచించారు. ప్రతి రెండు నెలలకు ఒకసారి మెడికల్ క్యాంపు నిర్వహించి సిబ్బంది అధికారులు, వారి కుటుంబ సభ్యులకు హెల్త్ చెకప్ చేయించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సీ. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఆర్ఐలు దామోదర్,వామన మూర్తి, సంపత్, ఆర్ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

---

## అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి



**జన్నారం, మార్చి 19 (ప్రభాత సమాచారం)**
మండలంలోని కవ్వాల్ గ్రామంలో ఉన్న ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని సీపీఐ(ఎం) మంచిర్యాల జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కొండ గొర్ల లింగన్న అన్నారు. బుధవారం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పల్లెల సర్వేలో భాగంగా కవ్వాల్ గ్రామంలో పర్యటించారు. గ్రామంలో చాలామందికి అర్హత ఉన్నప్పటికీ పెన్షన్లు రావడం లేదన్నారు. గ్రామంలో మంచినీటి సమస్య తలెత్తకుండా చూడాలన్నారు. మురుగునీటి కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలన్నారు. గ్రామంలో పోటు చేసుకుని సాగు చేసుకుంటున్న రైతులకు పట్టాలు ఇవ్వాలన్నారు. గ్రామంలో అత్యధిక మంది పెన్షన్లకు అర్హత ఉన్న వారికి పెన్షన్లు రావడం లేదన్నారు. ప్రభుత్వం అధికారులు స్పందించి వెంటనే అర్హత ఉన్న వారందరినీ గుర్తించి పెన్షన్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు అంబటి లక్ష్మణ్, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

---

### ప్రాణం ఉన్నంత వరకు జిల్లా వాసుల చిరకాల ఆకాంక్ష

# సీసీఐ పునరుద్ధరనకు పోరాటం చేస్తా

**మాజీ మంత్రి జోగు రామన్న**



**ఆదిలాబాద్, మార్చి 19 (ప్రభాత సమాచారం)**
జిల్లా వాసుల చిరకాల ఆకాంక్ష అయిన సీసీఐ పునరుద్ధరన పై కేంద్రం ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే స్పష్టమైన హామీని ప్రకటించాలని, లేని పక్షంలో సీసీఐని ప్రారంభించేంత వరకు తన పోరాటం ఆగదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జోగురామన్న అన్నారు. ఫ్యాక్టరీ పునరుద్ధరనే ధ్యేయంగా బుధవారం సీసీఐ సాధన కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట తలపెట్టిన రిలే నిరాహార దీక్షలను ఆయన ప్రారంభించారు. ఈ రిలే నిరాహార దీక్షలలో నేతలు తరలి వచ్చి పెద్ద ఎత్తున నినాదాలతో హోరెత్తించారు. సీసీఐ ఫ్యాక్టరీ ఆవశ్యకత, కేంద్రం అవలంభిస్తున్న విధానాలు, స్థానిక ప్రజాప్రతినిధుల వైఖరి పై నేతలు సుదీర్ఘంగా చర్చించారు. ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే ఫ్యాక్టరీ పునరుద్ధరణకు నిధులు కేటాయించాలని నేతలు ముక్త కంఠంతో డిమాండ్ చేశారు. ఈ మేరకు మాజీ మంత్రి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జోగురామన్న మాట్లాడుతూ జిల్లా ప్రజల చిరకాల ఆకాంక్ష అయినటువంటి సీసీఐ పునరుద్ధరణకు గానూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అనేక మార్లు కేంద్రానికి విన్నవించామని, కేంద్ర మంత్రులను పలు దఫాలుగా కలిసినా ఎటువంటి స్పందన రాలేదని అన్నారు. ఫ్యాక్టరీ పునఃప్రారంభం పై బీజేపీ ఎంపీ, ఎమ్మెల్యేలు అసత్య ప్రచారాలు చేయడం ఇకనైనా మానుకోవాలని, కేంద్రం స్పష్టమైన హామీని ప్రకటించేలా చూడాలని హితవు పలికారు. ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే సీసీఐ పునరుద్ధరణకు నిధులు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ఇక్కడి ఎమ్మెల్యే, ఎంపీలు ఈ విషయం పై దృష్టి సారించాలని, అవసరమైతే అఖిలపక్షం తరపున వారితో కలిసి కేంద్ర మంత్రులను కలిసేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. ధర్నాలో సాధన కన్వినర్ దర్శనాల మల్లేష్, కో కన్వీనర్ విజ్జగిరి నారాయణ, వెంకట్ నారాయణ, లంక రాఘవులు, అరుణ్ కుమార్, ముడుపు ప్రభాకర్ రెడ్డి, కస్తాల ప్రేమల, లోకారి పోశెట్టి, జగన్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

---

### 22న సైన్స్ కళాశాలలో

## యువజన ఉత్సవ పోటీలు

**ఆదిలాబాద్, మార్చి 19 (ప్రభాత సమాచారం)**
జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల సైన్స్‌లో మార్చ్ 22న జిల్లాస్థాయి యువజన ఉత్సవ పోటీలు నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ సంగీత, నెహ్రూ యువజన కేంద్ర జిల్లా కోఆర్డినేటర్ సుశీల్‌బడ్ పేర్కొన్నారు. మార్చ్ 22న నిర్వహించే జిల్లా యువజన ఉత్సవ పోటీలలో 15-29 మధ్య వయసు గల డిగ్రీ చదివినా లేదా చదువుతున్న యువతీ యువకులు పాల్గొనవచ్చని పేర్కొన్నారు. సైన్స్ ఎగ్జిబిషన్ పెయింటింగ్, మొబైల్ ఫోటోగ్రఫీ, కవితా రచన, ఉపన్యాస పోటీ, సంస్కృతిక నృత్య విభాగం (వ్యక్తిగత బృందా కేటగిరి), పోటీలో గెలుపొందిన వ్యక్తిగత బృందా క్యాటగిరీలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేస్తామన్నారు. ఆసక్తిగల యువతీ యువకులు కళాశాలలో సంప్రదించాలన్నారు.



---

# కలెక్టరేట్‌ను ముట్టడించిన అంగన్వాడీలు



**మంచిర్యాల, మార్చి 19 (ప్రభాత సమాచారం)**
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆశా వర్కర్లకు ప్రమోషన్లు పీఎఫ్ ఈఎస్ఐ ఉద్యోగ భద్రత తదితర సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం ఆందోళన చేపట్టారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశా కార్యకర్తలకు రాష్ట్ర ప్రభుత్వం 18 వేల ఫిక్సిడ్ వేతనాలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షురాలు సమ్మక్క డిమాండ్ చేశారు. నస్పూర్ కమాన్ నుండి ఆశ వర్కర్లు ర్యాలీగా తరలివచ్చారు. ముందస్తు సమాచారంతో మంచిర్యాల్ రూరల్ సీఐ అశోక్, నస్పూర్ ఎస్సై సుగుణాకర్ కలెక్టరేట్ వద్ద బారికేడ్లు ఏర్పాటు, మహిళ పోలీసులతో భారీ బందోబస్తు నిర్వహించారు. కలెక్టర్ కార్యాలయంలోకి వెళ్లకుండా పోలీసులు అడ్డుకున్నారు. గంట వరకు ఎండలోనే నిల్చొని ఎండలో మేము.. ఏసీలో మీరా అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కలెక్టర్ బయటికి వచ్చేవరకు కదిలేది లేదని భీష్మించారు. కలెక్టరేట్ ముఖద్వారం మూసి ఉంచడంతో లోపలికి వచ్చే అధికారులు, పలు సమస్యల పై కలెక్టరేట్‌లోకి వెళ్లే అర్జీదారులు ఎండలోనే ఉండిపోయారు. కలెక్టర్ ఆదేశంతో జిల్లా డిప్యూటీ డీఎంహెచ్ ఓఎస్.అనిత, ప్రోగ్రాం ఆఫీసర్ ఏ.ప్రసాద్, బుక్క.వెంకటేశ్వర్లు బయటికి వచ్చి ఆశ వర్కర్లతో మాట్లాడారు. సమస్యలను కమిషనర్ దృష్టికి ఈ రోజే తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఆశ వర్కర్ల డిమాండ్లను సీఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి దుంపల రంజిత్ మెడికల్ అధికారికి సమస్యలను విన్నవించారు. తెలంగాణ రాష్ట్రంలో ఆశా వర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనం 15 వేలు ఇవ్వాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ 2023 సెప్టెంబర్ 25 నుండి అక్టోబర్ 9 వరకు రాష్ట్ర వ్యాప్తంగా 15 రోజులు ఆశా కార్యకర్తలు నిరవధిక సమ్మె చేసినట్లు వెల్లడించారు. సమ్మె సందర్భంగా గత అక్టోబర్ 9వ తేదీన హైదరాబాద్ కమిషనర్ ఆఫీస్ ముందు వేలాది మంది ఆశా వర్కర్లతో ధర్నా నిర్వహించామని తెలిపారు. ధర్నా సందర్భంగా ఆనాటి హెల్త్ డైరెక్టర్ శ్రీనివాసరావు ఆశా యూనియన్(సీఐటీయు) రాష్ట్ర కమిటీతో చర్చలు జరిపారని, కొన్ని నిర్దిష్టమైన హామీలు ఇచ్చారని సమ్మక్క వివరించారు. ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం ఐఏఎస్ అధికారి అధ్యక్షతన కమిటీ వేస్తామని, ఆ కమిటీ సమస్యలను పరిశీలించి ప్రభుత్వానికి తగిన ప్రతిపాదనలు పంపిస్తే ఆ విధంగా చర్యలు తీసుకుంటానని హామీ నిచ్చారని, నేటికీ హామీలు నెరవేరలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. హెల్త్ డైరెక్టర్ హామీ ప్రకారం అక్టోబర్ 9న అలా కార్యకర్తలు నిరవధిక సమ్మెను విరమించారని, వీటితో పాటు అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో ఆశా కార్యకర్తలకు వేతనాలు పెంచుతామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీనిచ్చిందని ఆమె గుర్తు చేశారు. గత సంవత్సరం ఫిబ్రవరి 9న, జూలై 30, డిసెంబర్ 10న ఆరోగ్య శాఖ ఆఫీస్ ముందు ఆశాల ధర్నా, చర్చల సందర్భంగా కమిషనర్ స్పందిస్తూ 50 లక్షల ఇన్సూరెన్స్ ఇస్తామని, మట్టి ఖర్చులు రూ.50 వేలు ఇస్తామని, రిటైర్మెంట్ బెనిఫిట్స్, సెలవులు ఇస్తామని టార్గెట్స్ రద్దు చేస్తామని నిర్దిష్టమైన హామీలు ఇచ్చారని సమ్మక్క తెలిపారు. ఇతర సమస్యల పైన ప్రభుత్వంతో మాట్లాడి పరిష్కారం కోసం కృషి చేస్తామని చెప్పినట్లు ఆమె వివరించారు. అయినా పై హామీల్లో ఒక్కటి కూడా నెరవేరలేదని, సమస్యలు నేటికీ ఉన్నాయని ఆమె చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 17 రోజులు బస్సు జాతా కూడా నిర్వహించామని తెలిపారు. ఇప్పటికైనా దంపతుల రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని సమస్యల పరిష్కారాన్ని కృషి చేయాలని, పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా కలెక్టర్‌కు సమర్పించారు.

# గవర్నర్ దత్తత గ్రామంలో కలెక్టర్ పర్యటన

### రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో దుప్పట్లు, విద్యార్థులకు యూనిఫాంలను అందజేసిన కలెక్టర్, ఐటిడిఏ పీవో



**ఆదిలాబాద్, మార్చి 19 (ప్రభాత సమాచారం)**
తెలంగాణ రాష్ట్ర గవర్నర్ ఆదిలాబాద్ రూరల్ మండలంలో దత్తత తీసుకున్న బుర్కి గ్రామాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా సందర్శించి పరిశీలించారు. ఇందులో భాగంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో గ్రామస్తులకు దుప్పట్లు, విద్యార్థులకు యూనిఫాంలను జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారిణి ఖుష్బూ గుప్తాతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా అటవీ శాఖ అధికారులు ఏర్పాటు చేసిన వాహనంలో బుర్కి గ్రామానికి చేరుకున్న జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీవో కుష్బూ గుప్తలకు గ్రామస్తులు సంప్రదాయ పద్ధతిలో ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ, డీడబ్ల్యుఓ, ఆర్ అండ్ బీ, మిషన్ భగీరథ, ఫారెస్ట్, ఆర్ డబ్ల్యు ఎస్, వ్యవసాయ శాఖ ఏఓ, వివిధ ఆయా శాఖల అధికారులు, ఎంపీడీఓ, ఎంపీఓ తదితరులు గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనుల తీరును కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామంలో అన్ని మౌలిక వసతులు, అభివృద్ధికి కృషి చేస్తారని, ఈ గ్రామంలో ఉన్న సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తారని, అంగన్వాడి భవనం, కమ్యూనిటీ హాల్ నూతనంగా నిర్మించారన్నారు. రహదారి నిర్మాణానికి అంకోలీ



నుండి భుర్కి గ్రామానికి 6 కిలో మీటర్లు ఉంటుందని, రోడ్డు నిర్మాణం చేపట్టడం జరుగుతుందని, ముందుగా రెవెన్యూకు సంబంధించి 1.6కిలో మీటర్లు బిటి రోడ్డు నిర్మాణం, తదుపరి అటవీ శాఖ అనుమతులతో మిగితా రోడ్డు నిర్మాణం చేపడతామని తెలిపారు. ఈ నిర్మాణ పనులు మార్చి చివరిలోగా పూర్తి చేయాలని ఈఈ ట్రైబల్ వెల్ఫేర్‌ను ఆదేశించారు. ఓపెన్ వెల్ కు రిటర్నింగ్ వాల్ ఏప్రిల్ 7 వరకు పూర్తి చేయాలని ఆర్ డబ్లు ఎస్ ను ఆదేశించారు. అదేవిధంగా సోలార్ ద్వారా నీటి సదుపాయం కల్పించడానికి సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు రెడ్ సీ సంస్థ ముందుకు వచ్చిందని అన్నారు. ఐటీడీఏ ద్వారా 20 మందికి డీజిల్ ఇంజన్, స్ప్రింక్లర్లు, ట్రాక్టర్, క్రషర్ ఏర్పాటు చేస్తారని, ఐటీడీఏ పీఓ తెలిపారు. అంగన్వాడి ద్వారా పోషకాహారం అందించడం, అంగన్వాడి టీచర్, సీఆర్టీ తప్పనిసరిగా విధులకు హాజరు కావాలని సూచించారు. మారుమూల గిరిజనుల నివాసమైన బుర్కి గ్రామాన్ని గవర్నర్ దత్తత తీసుకొని ప్రణాళిక ప్రకారం గిరిజనులకు పోషకమైన ఆహారాన్ని అందించడానికి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు పని చేస్తున్నారని తెలిపారు. అనంతరం అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి పిల్లల హాజరు శాతాన్ని, పౌష్టికాహారం అందిస్తున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్ద సోనేరావు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల దాహార్తిని తీర్చేందుకు

### చలివేంద్రాన్ని ప్రారంభించిన నిర్మల్ కలెక్టర్



**నిర్మల్, మార్చి 19 (ప్రభాత సమాచారం)**
పట్టణంలోని శివాజీ చౌక్ (మంచిర్యాల చౌరస్తా)లో మున్సిపల్ అధికారులు బుధవారం ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తో కలిసి రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ప్రజలకు కలెక్టర్ మంచినీటిని అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పట్టణంలో బస్టాండ్, ప్రధాన కూడళ్ళు, మార్కెట్లు, జనసంచారం అధికంగా ఉన్న ప్రదేశాల్లో విరివిగా చలివేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలంతా చలివేంద్రాలను వినియోగించుకోవాలని తెలిపారు. ఎండలు విపరీతంగా ఉన్నాయని, వివిధ పనుల నిమిత్తం పట్టణానికి వచ్చే ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, అర్బన్ తహసిల్దార్ రాజు, మున్సిపల్ డిఈ హరిభువన్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో యువజనోత్సవాలు

**కాగజ్‌నగర్, మార్చి 19 (ప్రభాత సమాచారం)**
కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం యువజనోత్స వాలు (2024-25) ఘనంగా నిర్వహించారు.నెహ్రూ యువ కేంద్రం ఆదిలాబాదు వారి ఆధ్వర్యంలో ఈ యువజనోత్సవాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కాగజ్‌నగర్ డివిజన్ సబ్ కలెక్టర్ శ్రద్ధాశుక్లా మాట్లాడుతు యువత అన్ని రంగాలలో రాణించాలని, దేశ అభివృద్ధిలో యువత పాత్ర గొప్పదని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాల వలన యువతలో ఉన్న ప్రతిభా సామర్థ్యాలను వెలికి తీయవచ్చని తెలిపారు.నెహ్రూ యువ కేంద్రం డైరెక్టర్ సుశీల్ మాట్లాడుతు యువజనోత్సవాలలో భాగంగా వివిధ సాంస్కృతిక పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం పలు సాంస్కృతిక పోటీలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కె.శ్రీదేవి, వైస్ ప్రిన్సిపల్ లక్ష్మినరసింహం, ఆసిఫాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల



ప్రిన్సిపాల్ డా.ఎం.కనకయ్య, అధ్యాపకులు జనార్ధన్, రాజేశ్వర్, శారద, దత్తాత్రేయ, వెంకటేశ్వర్లు, దేవేందర్, నెహ్రూ యువ కేంద్రం ప్రోగ్రామ్ అసిస్టెంట్ టి.సురేష్, కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## మల్లు స్వరాజ్యంకు ఘన నివాళి



**జన్నారం, మార్చి 19 (ప్రభాత సమాచారం)**
వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం 3వ వర్ధంతి కార్యక్రమం జన్నారం మండల కేంద్రం సుందరయ్యనగర్‌లో సిపిఐఎం నాయకులు నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి కనికారం అశోక్ మాట్లా డుతూ బడుగు బలహీన వర్గాల కోసం స్వరాజ్యం చేసిన పోరాటం ఎనలేనిది అన్నారు. స్వరాజ్యం ఆశయాలు కొనసాగిస్తా మని తెలిపారు. కార్యక్రమంలో సిపిఐఎం మండల కమిటీ సభ్యులు జయ, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

## టెన్త్ పరీక్షలకు సర్వం సిద్ధం

### మంచిర్యాల జిల్లా విద్యాశాఖ అధికారి యాదయ్య

**మంచిర్యాల, మార్చి 19 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో ఎస్.ఎస్.సి. పరీక్షల నిర్వహణ కొరకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. యాదయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 21 నుండి ఏప్రిల్ 4వ తేదీ వరకు జరగనున్న ఎస్.ఎస్.సి. పరీక్షల కొరకు జిల్లాలో 49 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, 4 వేల 730 మంది బాలురు, 4 వేల 468 మంది బాలికలు, గతంలో అనుత్తీర్ణులైన 221 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు. ఫస్ట్ లాంగ్వేజ్ కాంపోసిట్ పరీక్ష ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.50 గంటల వరకు, ఫిజికల్ సైన్స్, బయాలజికల్ సైన్స్ పరీక్షలు ఉదయం 9.30 గంటల నుండి 11 గంటల వరకు మినహా మిగతా పరీక్షలు ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 21న ఫస్ట్ లాంగ్వేజ్, ఫస్ట్ లాంగ్వేజ్ పార్ట్-1, పార్ట్-2, 22న సెకండ్ లాంగ్వేజ్, 24న థర్డ్ లాంగ్వేజ్, 26న మాథమెటిక్స్, 28న సైన్స్ పార్ట్-1 ఫిజికల్ సైన్స్, 29న సైన్స్ పార్ట్-2 బయోలాజికల్ సైన్స్, ఏప్రిల్ 2న సోషల్ స్టడీస్, 3న ఓ.ఎస్.ఎస్.సి. మెయిన్ లాంగ్వేజ్ పేపర్-1, ఎస్.ఎస్.సి. ఒకేషనల్ కోర్స్ (థియరీ), 4న ఓ.ఎస్.ఎస్సి. మెయిన్ లాంగ్వేజ్ పేపర్-2 పరీక్షలు ఉంటాయని తెలిపారు. పరీక్షల నిర్వహణలో భాగంగా 3 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను నియమించడం జరిగిందని తెలిపారు. పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పరీక్ష కేంద్రాల వద్ద బందోబస్తు, పరీక్ష సమయంలో 144 సెక్షన్ అమలు, పరీక్ష కేంద్రాల సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసివేత, పరీక్ష సమయానికి అనుకూలంగా విద్యార్థులకు పరీక్షా కేంద్రాలకు చేరుకునేందుకు టి.జి.ఎస్.ఆర్.టి.సి. బస్సు సౌకర్యం, నిరంతర విద్యుత్ సరఫరా, ప్రతి పరీక్ష కేంద్రంలో వైద్య సిబ్బంది నియామకం, అవసరమైన మందులు, ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు అందుబాటులో ఉంచడం, ప్రశ్నా, జవాబు పత్రాల సురక్షిత రవాణా, పరీక్ష కేంద్రాలలో పారిశుద్ధ్యం నిర్వహణ ఇతర అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. పరీక్షా కేంద్రంలోనికి మొబైల్, ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించడం జరుగదని, విద్యార్థులు హాల్ టికెట్‌ను bse.telangana.gov.in వెబ్సైట్ ద్వారా డౌన్లోడ్ చేసుకోవచ్చని, పరీక్షల విషయంలో ఎవరికైనా సందేహాలు ఉంటే జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నంబర్లు 7032463114, 9440688034లలో సంప్రదించవచ్చని తెలిపారు.

## చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించాలి

### మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, మార్చి 19 (ప్రభాత సమాచారం)**
జిల్లాలోని ప్రాజెక్టుల కింద సాగు చేస్తున్న చివరి ఆయకట్టు వరకు పంట సాగుకు నీరు అందించేందుకు అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. బుధవారం జిల్లాలోని నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ చాంబర్లో నీటిపారుదల శాఖ ఈ. ఈ, డిఈఈ, ఎఈఈలతో సాగునీటి నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రాజెక్టు పరిధిలో చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎల్లంపల్లి ప్రాజెక్టులో ప్రస్తుత నీటి నిల్వ 11.4 టి.ఎం.సి. ఉందని, కార్యచరణ ప్రకారం నీటిని విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు. సుందిళ్ళ, అన్నారం, గూడెం ఎత్తిపోతలు, ఇతర మధ్య, చిన్న తరహా ప్రాజెక్టుల నుండి నీటిని విడుదల చేసేందుకు ప్రణాళిక రూపొందించాలని, నీల్వాయి ప్రాజెక్టు పనులు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. జూన్ 15వ తేదీ వరకు జిల్లాలో త్రాగునీటికి ఎలాంటి ఇబ్బంది లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. పంట సాగులో నీటి అవసరం తక్కువగా ఉండే వాణిజ్య, ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలని, కెనాల్లు, ట్యాంకులు, చెరువుల శుద్ధీకరణ కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. సిర్సా ఎత్తిపోతల పథకం, అర్జునగుట్ట, కిష్టాపూర్ ప్రాజెక్టులపై ప్ర



భుత్వానికి ప్రతిపాదనలు పంపించడం జరిగిందని, ప్రభుత్వ ఆదేశాల ప్రకారం తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో సాగునీరు, త్రాగునీటి సమస్యలు లేకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టి ప్రజలకు అసౌకర్యం కలుగకుండా కార్యచరణ అమలు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# టెన్త్ పరీక్షా కేంద్రాల వద్ద 163 సెక్షన్ బిఎన్ఎస్ఎస్ అమలు

**కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు - విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాయాలి**



**ఆసిఫాబాద్, మార్చి 19 (ప్రభాత సమాచారం)**
కుమ్రంభీం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పరిధిలో జరిగే పదవ తరగతి పరీక్షల నేపథ్యంలో పరీక్ష కేంద్రాల వద్ద మార్చి 21 నుండి ఏప్రియల్ 4 వరకు సెక్షన్ 163 యాక్ట్ (భారతీ య నాగరిక్ సురక్షా సంహిత) అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 6779 విద్యార్థులకు 36 పరీక్షా కేంద్రాలలో నిర్వహించే పదవ తరగతి పరీక్షల సందర్భంగా పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా ఉండరాదని సూచించారు. అదేవిధంగా ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఉరేగింపులు, ధర్నాలు, ప్రచారాలు నిర్వహించరాదని పేర్కొన్నారు. పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు మూసివేయాలని సూచించారు. పరీక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ అమలు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు నిఘాను నియమించి సమాచారం సేకరించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.



## విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

**బెజ్జూర్, మార్చి 19 (ప్రభాత సమాచారం)**
పదవ తరగతి విద్యార్థులు పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని జిసిడివో శకుంతల అన్నారు. బెజ్జూర్, చింతలమానేపల్లి మండలాల్లోని కుంటలమానపల్లి, బాబాపూర్ గిరిజన ఆశ్రమ పాఠశాలలను జిసిడివో శకుంతల ఏటిడిఓ కమర్ హుస్సేన్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు పదవ తరగతి విద్యార్థులు పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థులకు పలు సలహాలు సూచనలు తెలిపారు. పరీక్షలు అంటే భయపడవద్దని పట్టుదలతో పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. విద్యార్థులకు హాల్ టికెట్ నెంబర్లు అందజేశారు. విద్యార్థులు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని సూచించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు.

## 90 ఏళ్ళ కల నెరవేరింది



**ఆసిఫాబాద్, మార్చి 19 (ప్రభాత సమాచారం)**
కాగజ్‌నగర్ పట్టణంలో సిర్పూర్ అసెంబ్లీ ఇన్ ఛార్జ్ రావి శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కాంగ్రెస్ కు ప్రజలు రుణపడి ఉన్నారన్నారు. 90 సంవత్సరాల కల నెరవేరిందని పేర్కొన్నారు. కులగణన పూర్తి చేయడం అభినందనీయమన్నారు. మార్కెట్ కమిటీ ఛైర్మన్ సిద్దల్ దేవయ్య, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలి




**ఆదిలాబాద్, మార్చి 19 (ప్రభాత సమాచారం)**
డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ అనేది బాలల వ్యవస్థ కోసం పనిచేస్తుందని డీసీపీయూ కౌన్సిలర్ పి. పద్మ అన్నారు. బుధవారం ఆదిలాబాద్ తెలంగాణ బీసీ గురుకుల పాఠశాల, కళాశాలలో షుర్ ఎన్జీవో ఆధ్వర్యంలో జిల్లా కోఆర్డినేటర్ వినోద్, ఫీల్డ్ సూపర్‌వైజర్ కిరణ్‌తో కలిసి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. బాల్య వివాహాల నిర్మూలనకు అందరూ కృషి చేయాలన్నారు. విద్యార్థులతోబాల్యవివాహాల నిర్మూలన ప్రతిజ్ఞ చేశారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

**ఖానాపూర్, మార్చి 19 (ప్రభాత సమాచారం)**
ఆర్యవైశ్య కుల గురువు పరమ పూజ శ్రీ శ్రీ వామన ఆశ్రమ స్వామి వారి 21వ శ్రీ గురు పట్టాభిషేకం మహోత్సవం బుధవారం ఖానాపూర్‌లో నిర్వహించారు. వాసవీ క్లబ్ పట్టణ ఆర్యవైశ్య సంఘం సంయుక్తంగా పద్మావతి నగర్‌లో మజ్జిగ పంపిణీ చేశారు.

## చలి వేంద్రాన్ని ప్రారంభించిన సీఐ



**బెల్లంపల్లి, మార్చి 19 (ప్రభాత సమాచారం)**
జనహిత సేవాసమితి అందిస్తున్న సేవలు అభినందనీయమని ఒకటవ టౌన్ సీఐ దేవయ్య అన్నారు. బుధవారం జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో దాతల సహకారంతో బెల్లంపల్లి పట్టణంలోని కాంట చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ దేవయ్య మాట్లాడుతూ... వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని, జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ అందరికి ఆదర్శంగా నిలుస్తున్నారని జనహిత సేవా సమితి సభ్యులని అభినందించారు. జనహిత సేవా సమితి అధ్యక్షులు సతీష్ మాట్లాడుతూ... జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో 9 ఏళ్లుగా చలివేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్రతి రోజు దాతల సహకారంతో మినరల్ వాటర్, మజ్జిగతో ఎండల నుండి ప్రజల దాహార్తిని తీర్చేందుకు ముందుకు వచ్చి సహాయ సహకారాలు అందిస్తున్న దాతలు, జనహిత సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజలింగు జనహిత సభ్యులు పాల్గొన్నారు.

## పత్తి విత్తనాలపై రైతులకు అవగాహన

**తాండూర్, మార్చి 19 (ప్రభాత సమాచారం)**
నకిలీ విత్తనాలను రైతులు కొనుగోలు చేయవద్దని తాండూర్ ఎస్ఐ కిరణ్‌కుమార్ సూచించారు. బుధవారం మండలంలోని రేచిని గ్రామంలో నకిలీ పత్తి విత్తనాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట సీజన్ ప్రారంభం కాకముందే కొంత మంది గుర్తుతెలియని వ్యక్తులు వచ్చి గ్రామాల్లో ప్రభుత్వ నిషేధిత నకిలీ పత్తి విత్తనాలు అమ్ముతున్నారని వాటిని రైతులు కొనుగోలు చేయవద్దన్నారు. నకిలీ పత్తి విత్తనాలు వాడితే రైతులు నష్టపోతారని తెలిపారు. ప్రభుత్వం ఆమోదం పొందిన లైసెన్స్ ఉన్న డీలర్ల వద్దనే విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేయాలని, కొన్న వాటికి రశీదులు తీసుకోవాలని సూచించారు. ఇప్పటికే కొంత మంది వ్యాపారులు ఇతర ప్రాంతాల నుంచి తెచ్చిన నకిలీ పత్తి విత్తనాలను మారుమూల గ్రామాల్లో విక్రయిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. నకిలీ విత్తనాలు అమ్ముతున్నట్లు ఎవరికైనా సమాచారం తెలిస్తే పోలీసులకు తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో పోలీసులు, రైతులు పాల్గొన్నారు.



## 10వ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు



**జైపూర్, మార్చి 19 (ప్రభాత సమాచారం)**
మండలంలోని ఇందారం ఉన్నత పాఠశాలలో బుధవారం 10వ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు మండల విద్యాధికారి బి .శ్రీనివాస్ గారు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత ఆశయాలను సాధించాలన్నారు. కార్పొరేట్ పాఠశాలకు దీటుగా మన పాఠశాల నడుస్తుందని మీరందరూ మంచి ఫలితాలు సాధించి మంచి పేరు తేవాలని సూచించారు. విద్యార్థి జీవితమే భావి జీవితానికి పునాది వంటిదని విద్యార్థులందరూ చక్కని ప్రణాళికతో చదివి తల్లిదండ్రుల కోరికలు నెరవేర్చాలన్నారు. విద్యార్థులుగా నేర్చుకున్న ప్రతి విషయాన్ని జీవన గమనంలో ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన పలు నృత్య ప్రదర్శనలు విద్యార్థులను అలరించాయి. సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె .రమాదేవి, పి. మంజుల, సంధ్యారాణి, ఎన్ పద్మ, ఏం విజయలక్ష్మి, ఎం రమేష్ , కె .రమేష్ బాబు, ఎం సత్తిరెడ్డి, జి చక్రధర్, బి. నవీన్, గోపగాని రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టు



**మంచిర్యాల, మార్చి 19 (ప్రభాత సమాచారం)**
కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత తొలిసారిగా పూర్తిస్థాయి బడ్జెట్‌ను అసెంబ్లీలో ప్రవేశపెడుతున్నది. సుమారు రూ.3 లక్షల కోట్లతో మంత్రి భట్టి విక్రమార్క శాసన సభలో ప్రవేశపెట్టనున్నారు. అయితే బడ్జెట్‌లో పలు పథకాలు, సంక్షేమానికి కోతలు విధించనున్నట్లు తెలుస్తున్నది. ఈ నేపథ్యంలో మంచిర్యాల జిల్లా కోటపల్లిలో బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళనలు నిర్వహించే అవకాశం ఉండటంతో ముదస్తుగా అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రాన్ని అధోగతిపలు చేస్తున్నదని విమర్శించారు. గత బడ్జెట్‌లో అనేక పథకాలు, కార్యక్రమాలకు ప్రభుత్వం నిధులు కేటాయించినా, వాటిని వినియోగించలేదని, ఇదే తరహాలో ఈసారీ తూతూమంత్రపు కేటాయింపులే ఉండొచ్చంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పాలన చేతకాక సంక్షేమ పథకాలకు మెల్లమెల్లగా మంగళం పడుతున్నదని విమర్శించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారెంటీలను సంపూర్ణంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. హామీలను సాధించుకునేంత వరకు పోరాటం చేస్తామని, ప్రభుత్వం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.

## వెంటనే సీజీఎఫ్ నిధులు విడుదల చేయాలి

**కాగజ్‌నగర్, మార్చి 19 (ప్రభాత సమాచారం)**
హిందూ దేవాలయాలపై పెత్తనం చేయడానికి ప్రభుత్వం ఆసక్తి చూపుతోందని సిర్పూర్ ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్ బాబు విమర్శించారు. బుధవారం అసెంబ్లీ సమావేశంలో మాట్లాడుతూ వక్ఫ్ సహా ఇతర మైనార్టీ సంస్థలపై ప్రభుత్వ ఆజమాయిషీ గురించి అలాంటి ధోరణి కనబడటం లేదన్నారు. పురాతన దేవాలయాల నిర్వహణకు నోచుకోని ఆలయాల కోసం సీజీఎఫ్ నిధులను వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. హిందూ దేవాలయాలపై వివక్షను వీడాలన్నారు.

# మెరుగైన వైద్య సేవలందించాలి

**రిమ్స్ వైద్య కళాశాల ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్ల సమీక్షా సమావేశంలో కలెక్టర్ రాజర్షి షా**






**ఆదిలాబాద్, మార్చి 19 (ప్రభాత సమాచారం)**
రిమ్స్ ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్య సేవలు అందించడంలో వైద్యులు వైద్య సిబ్బంది ముందుండాలని అన్నారు. రిమ్స్ వైద్య కళాశాలలో బుధవారం సాయంత్రం రిమ్స్ డైరెక్టర్ అధ్యక్షతన అన్ని శాఖల ప్రొఫెసర్లు అసిస్టెంట్ ప్రొఫెసర్లకు సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రిమ్స్ ఆస్పత్రికి వచ్చే వారందరూ పేద ప్రజలేనని పేదలను దృష్టిలో ఉంచుకొని వైద్య సేవలు అందించాలని, ముఖ్యంగా గైనకాలజీ విభాగాల్లో అన్ని రకాల డెలివరీస్ చేయాలని రిఫరల్ లేకుండా చూడాలని తెలిపారు. ప్రైవేట్ ఆస్పత్రులకు డెలివరీ నిమిత్తం వెళ్తున్నారని డెలివరీ కొరకు ప్రభుత్వ ఆసుపత్రి, రిమ్స్ వచ్చేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అవసరం ఉన్న మహిళలకు టుబెక్టమి చేయడంలో ముందుండాలని తెలిపారు. అన్ని శాఖల ప్రొఫెసర్ల ను వారి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో పేషెంట్లును చూసుకునేందుకు పేషెంట్ కేర్లు ఉన్నారని రోగులకు ఎలాంటి అవసరాలు ఉన్న పేషంట్ కేర్ ద్వారానే చేయించాలని తెలిపారు. ఎక్స్రే ఈసీజీ స్కానింగ్ రక్త పరీక్షలు తోపాటు అన్ని రకాల పరీక్షలకు సంబంధించి ప్రొఫెసర్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. నర్సింగ్ కళాశాలలో ఎన్ని పోస్టులు ఖాళీలు ఉన్నాయి ఏ ఏ పోస్టు ఖాళీలు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు ప్రిన్సిపాల్ సమాధానం ఇస్తూ ఇటీవల ఈ ఏడాది ఎంఎస్సీ నర్సింగ్ కొరకు అప్లై చేశామని తెలిపారు 8 మంది స్టాఫ్ నర్సులను టీచింగ్ ఫ్యాకల్టీ కోసం తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఆర్ఎంఓలు ఎంతమంది ఉన్నారు ఏమేం పని చేస్తున్నారు విధులు బాధ్యతలు ఏంటి అని అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యశ్రీ నీ ప్రభుత్వం ఐదు లక్షల నుంచి పది లక్షల పెంచిందని ఆరోగ్యశ్రీపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రిమ్స్ డైరెక్టర్ జయసింగ్ రాథోడ్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ నరేంద్ర రాథోడ్, ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అశోక్ డాక్టర్ సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

---

## వినియోగదారులకు.. హక్కుల పట్ల అవగాహన




**నిర్మల్, మార్చి 19 (ప్రభాత సమాచారం)**
వినియోగదారుల హక్కుల పరిరక్షణ దినోత్సవ సందర్భంగా జిల్లా సెషన్ జడ్జి, సెక్రటరీ జిల్లా న్యాయ సేవా సాధికారత సంస్థ రాధిక నేతృత్వంలో స్థానిక రిటైర్డ్ ఉద్యోగుల సంఘ భవనంలో పారా లీగల్ వాలంటరీస్ అయినటువంటి పెన్షనర్లతో వినియోగదారుల హక్కుల పట్ల అవగాహన కల్పించడానికి జిల్లా పౌరసరఫరాల అధికారి కిరణ్ కుమార్, లీగల్ మెట్రాలజీ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి, మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ దేవిదాస్, అఖిలభారత రాష్ట్ర పెన్షన్ల సమైక్య జాతీయ కార్యదర్శి నిర్మల్ జిల్లా అధ్యక్షుడు ఎంసీ లింగ, దాదాపు 25 మంది పారాలీగల్ వాలంటీర్ అయినటువంటి పెన్షనర్లు సమావేశంలో పాల్గొన్నారు. నిర్మల్ జిల్లా పారా లీగల్ వాలంటీర్స్ చేస్తున్నటువంటి సామాజిక సేవలు చాలా ఉన్నతమైనవని సీనియర్ సివిల్ రాధిక అన్నారు. ఇక ముందు కూడా ఇదే విధంగా సామాజిక స్పృహ తో సేవలందించాలని ఈ సందర్భంగా సూచించారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల ధర్నా




**మంచిర్యాల, మార్చి 19 (ప్రభాత సమాచారం)**
సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నస్పూర్లోని కలెక్టరేట్ ఎదుట తెలంగాణ మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం మధ్యాహ్నం ధర్నా నిర్వహించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాలను కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా విద్యాధికారి యాదయ్యలకు అందజేశారు. ఈ సందర్భంగా కార్మిక యూనియన్ అధ్యక్షురాలు దాసరి రాజేశ్వరి, కార్యదర్శి ఎండీ రఫీయా, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రంజిత్ కుమార్ మాట్లాడుతూ బడ్జెట్లో కార్మికులకు వేతనాలను నిర్ణయించి చెల్లించాలని డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న వేతనాలను, బిల్లులను చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రూ. 10వేల వేతనం అమలు చేయాలన్నారు. మధ్యాహ్న భోజన పథకం నిర్వహణను స్వచ్ఛంద సంస్థలకు అప్పగించవద్దని కోరారు. కార్యక్రమంలో మధ్యాహ్న భోజన పథకం యూనియన్ నాయకులు భాగ్య, మధునమ్మ, మల్లమ్మ, కళావతి, గురువక్క, గట్టక్క, మంజుల, సీఐటీయూ నాయకులు దూలం శ్రీనివాస్, లక్ష్మణ్ రాములు, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## యూడీఐడీ కార్డ్ దివ్యాంగులకు తప్పనిసరి

**ఆదిలాబాద్, మార్చి 19 (ప్రభాత సమాచారం)**
యూనిక్ డిసేబుల్డ్ ఐడెంటీ కార్డు (యూడీఐడీ) పై ఆదిలాబాద్ భవిత కేంద్రంలో హ్యాండ్ క్రాఫ్ట్ హెల్పింగ్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. దివ్యాంగులకు భవిష్యత్తులో ప్రతి పనికి యూడీఐడీ కార్డ్ అవసరం ఉంటుందని సొసైటీ అధ్యక్షుడు మొహమ్మద్ ఇమ్రాన్ అన్నారు. కార్డు లేని వారికి సొసైటీ ఆధ్వర్యంలో అందించడానికి కృషి చేస్తామన్నారు.





## గుడుంబా స్థావరాలపై దాడులు

**కడెం, మార్చి 19 (ప్రభాత సమాచారం)**
కడెం మండలం లక్ష్మీపూర్ గ్రామంలోని గుడుంబా స్థావరాలపై బుధవారం ఆబ్కారీ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన పోడేటి సత్య గౌడ్ దగ్గర 120 కేజీల నల్ల బెల్లం, 20 కేజీల పటిక పట్టుబడింది. 500 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు. సత్యగౌడ్పై కేసు నమోదు చేసినట్టు తెలిపారు. అనంతరం ఎస్ఐ అభిషేకర్ మా ట్లాడారు. నాటుసారా తయారు చేసినా, అమ్మినా, రవా ణా చేసినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మండలంలోని పాతయేల్లాపూర్ గ్రామానికి చెందిన మాసం రాజేశ్వర్ అనే వ్యక్తిని బైండోవర్ ఉల్లంఘించినందుకు జైలుకు పంపినట్లు ఎక్సైజ్ ఎస్సై అభిషేకర్ చెప్పారు. మాసం రాజేశ్వర్ అనే వ్యక్తి గతంలో నాటుసారా విక్రయిస్తూ పట్టుబడగా అతనిపై కేసు నమోదు చేశారు. మండల తహసీల్దార్ ముందు రూ.2 లక్షల జరిమానా లేదా2 సంవత్సరాల జైలు శిక్ష కు బైండోవర్ చేశారు. రాజేశ్వర్ బైండోవర్ ఉల్లంఘించి మళ్ళీ నాటుసారా అమ్ముతూ ప ట్టుబడ్డాడు. దాంతో తహసీల్దార్ సుజాత అతడిని రిమాండ్కు పంపమని ఎ క్సైజ్ అధికారులను ఆదేశించారు. దాంతో ఆదిలాబాద్ జైలుకు పంపినట్లు ఎస్సై తెలిపారు.

---

## అభివృద్ధి పనులకు కేటాయించిన నిధులను పారదర్శకంగా వినియోగించాలి

**- నిర్మల్ పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దాలి - నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



**నిర్మల్, మార్చి 19 (ప్రభాత సమాచారం)**
పట్టణాల అభివృద్ధికి కేటాయించిన నిధులను సమర్థవంతంగా వినియోగించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని మున్సిపల్ అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మున్సిపాలిటీలలో వివిధ అభివృద్ధి పనులకు మంజూరైనా నిధులను పారదర్శకంగా వినియోగించాలని సూచించారు. మున్సిపాలిటీల వారిగా కేటాయించిన నిధులు, చేపట్టిన పనులు, ఖర్చు చేసిన నిధులు, అందుబాటులో ఉన్న నిధులకు సంబంధించిన వివరాలను ఆయా అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. గత వానాకాలం వరదల వల్ల నష్టపోయిన మౌలిక సదుపాయాలకు మరమ్మత్తుల ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. మున్సిపల్ కార్యాలయాలు, తదితర భవంతుల విద్యుత్ బిల్లులు సమయానికి చెల్లించాలన్నారు. అధికారులంతా ఆదాయ సృష్టిపై దృష్టి సాధించాలన్నారు. మున్సిపాలిటీల పరిధిలోని పార్కుల న్నింటిని అభివృద్ధి చేయాలన్నారు. సుందరీకరణ పనులను చేపట్టి ప్రజలను పార్కులకు వచ్చే విధంగా ఆకర్షించాలన్నారు. పార్కుల్లో పచ్చదనం పెంపొందించలన్నారు. వేసవి కాలం దృష్ట్యా పార్కుల్లో ఉన్న మొక్కలు, చెట్లు ఎండిపో కుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతీ రోజు మొక్కలను నీరు అందే విధంగా చూడాలన్నారు. గేట్లు, గోడలకు పెయింటింగ్ వేసి, మెరుగైన లైటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. పట్టణ వాసులను భాగస్వామ్యం చేస్తూ, పార్కులకు అసోసియేషన్ ఏర్పాటు చేయాలన్నారు. మున్సిపల్ శాఖకు సంబంధించి వచ్చిన సమాచార హక్కు చట్టం దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, నిర్మల్, ఖానాపూర్, బైంసా మున్సిపల్ కమిషనర్లు జగదీశ్వర్ గౌడ్, జాదవ్ కృష్ణ, రాజేష్ కుమార్, మున్సిపల్ అధికారులు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రణాళికతో చదివితే లక్ష్యాన్ని చేరుకోవడం కష్టమేమీ కాదు

## నిర్మల్ జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

**నిర్మల్, మార్చి 19 (ప్రభాత సమాచారం)**
మనం నిర్ణయించుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలంటే నిర్దిష్ట ప్రణాళిక, క్రమశిక్షణతో కష్టపడి చదివితే తప్పకుండా చేరుకోవచ్చని జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అన్నారు. బుధవారం నిర్మల్ ప్రభుత్వ డిగ్రీకళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులు సివిల్ సర్వీసెస్ లో విజయం సాధించడానికి ఎలా సన్నద్ధం కావాలో విషదీకరించారు. క్రమశిక్షణ, ప్రణాళికతో ముందుకు వెళ్ళినట్లయితే తప్పకుండా ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చన్నారు. సమకాలీన అంశాలపై పట్టు సాధించాలన్నారు. అకడమిక్ పుస్తకాలను చదవడంతో ఎంతో ప్రయోజనం కలుగుతుందని పెర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులడిగిన పలు సందేహాలను నివృత్తి చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్, డాక్టర్ గంగాధర్ సమన్వయ కర్త రమేశ్, అధ్యాపకులు అర్చన,సూర్యసాగర్, హేమలత, సుభాష్, శ్రీహరి, రజిత, పవన్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.



## యాప్ డౌన్‌లోడ్ చేసుకోమన్నాడు..

# రూ. 52 వేలు కాజేశాడు..!

## మంచిర్యాలలో సైబర్ కేసు నమోదు

**మంచిర్యాల, మార్చి 19 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్‌లో బుధవారం సైబర్ కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రామ కృష్ణాపూర్ స్టేషన్ పరిధిలో ఒక ఫిర్యాది తాను రైల్వే టికెట్ రద్దు కోసం కస్టమర్ సపోర్ట్ కోసం గూగుల్‌లో వెతకగా ఒక నెంబర్ కనిపించింది. అదే నిజమైన రైల్వే కస్టమర్ కేర్ నెంబర్ అనుకొని దానికి కాల్ చేయగా సైబర్ నేరస్తులు టికెట్ రద్దు చేయడంలో సహాయం చేస్తామని చెప్పారు. దీంతో బాధితుని మొబైల్ నెంబర్‌కు ఒక వాట్సాప్ లింకు పంపారు. లింక్ ద్వారా ఒక యాప్ డౌన్‌లోడ్ చేసుకోమని చెప్పగా ఆ లింకు క్లిక్ చేశాడు. ఆ యాప్ డౌన్‌లోడ్ తర్వాత ఆయాప్ ద్వారా తన బ్యాంక్ అకౌంట్‌లోని బ్యాలెన్స్ అమౌంట్‌ని చెక్ చేసుకోమని చెప్పగా, తాను అమౌంట్ చెక్ చేసుకున్నానని, ఆ తర్వాత వెంటనే నా అకౌంట్‌లో నుండి 52 వేల రూపాయలు నిందితుని అకౌంట్‌కి ట్రాన్స్ఫర్ అయినట్లు గుర్తించి తాను మోసపోయానని తెలుసుకొన్నాడు. దీంతో బాధితుడు తనకు న్యాయం చేయాలని రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బాధితుని ఫిర్యాదు మేరకు ఎస్సై రాజశేఖర్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. కాగా ఎస్సై రాజశేఖర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజ లు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఇంటర్ నెట్, కస్టమర్ కేర్ నెంబర్ ని వెబ్ సైట్ లో వెతికేటప్పుడు ఆ వెబ్సైట్, కస్టమర్ కేర్ నెం బర్ నకిలీదా కాదా అని చెక్ చేసుకుని వారిని సంప్రదించాలని సూచించారు.

# గ్రూప్ 1 పరీక్షల ఫలితాలను పునః మూల్యాంకనం చేయాలి

**ఉట్నూర్, మార్చి 19 (ప్రభాత సమాచారం)**
టీజీ పీఎస్సీ అక్రమాలకు కేంద్రంగా మారిందని, గ్రూప్ 1 పోస్టులను టీజీపీఎస్సి అమ్ముకో వడమే కాకుండా, గ్రూప్ 1 పరీక్షల ఫలితాల్లో తెలుగు విద్యార్థులకు తీవ్ర నష్టం జరిగిందని, దీనిని పునః మూల్యాంకనం చేయాలని టీఎస్ఎస్ఓ జిల్లా ప్రెసిడెంట్ జాడి వెంకటేష్ నేత, ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జంగ్ దేవ్ పటేల్ అన్నారు. ఈ సందర్భంగా పలు విద్యార్థుల సంఘాల ఆధ్వర్యంలో బుదవారం ఉట్నూర్ మండలంలోని కేబీ కాంప్లెక్స్ కొమురం భీం విగ్రహం ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజాయితీగా ఉద్యోగ నియామ కాలు జరిపిన చరిత్ర టీజీపీఎస్సీకి లేదన్నారు. గ్రూప్ 1 ఫలితాల్లో అక్రమాలు జరిగాయని, రివాల్యుయేషన్ జరపాలని, అర్హత లేని డిగ్రీ కాలేజీ లెక్చరర్లతో గ్రూప్ 1 పై అవగాహన లేని వారితో మూల్యాంకనం చేయించారని ఆరోపించారు. టాప్ 500 ర్యాంక్స్ సాధించిన అభ్యర్థులు ఓఎమ్మార్ షీట్, జవాబు పత్రాల నమూనా బహిర్గతం చేయాలన్నారు. జవాబుదారి తనం, పారద ర్శకాలకు తిలోదకాలు పెడుతున్న టీజీపీఎస్సి గ్రూప్ 1 అభ్యర్థులకున్న అనుమానాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత టీజీపీఎస్సీపై ఉందన్నారు. రాష్ట్ర అధికార భాష తెలుగులో అభ్యర్థులు పరీక్ష రాయడం నేరమానని, టాప్ ర్యాంకులలో తెలుగు లో మీడియం అభ్యర్థులు ఎంత మంది ఉన్నారో తెలియజేయాలన్నారు.

# పరీక్షల సహాయ కమిషనర్‌కు సన్మానం



**నిర్మల్, మార్చి 19 (ప్రభాత సమాచారం)**
మాజీ జిల్లా పరీక్షల సహాయ కమిషనర్ సిద్ధ.పద్మ రాజీనామాతో ఏర్పడ్డ ఖాళీని భర్తీ చేస్తూ మంగళవారం జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు ఉత్తర్వులు జారీ చేశారు.ఆ ఖాళీ అయిన ఏసీజీ స్థానాన్ని నిర్మల్ పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల సోమవార్పేట్ కు చెందిన ప్రధానోపాధ్యాయుడు ముడారపు పరమేశ్వరకు నూతన జిల్లా పరీక్షల సహాయ కమిషనర్ గా జిల్లా విద్యాశాఖ అధికారి నియమించారు. నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన ముడార పరమేశ్వర్‌కు బుధవారం టిఎస్‌పిటి, మేవా ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రామారావుతో పాటు టిఎస్పిటిఏ జిల్లా అధ్యక్షులు షేక్ షబ్బీర్ అలీ,టీఎస్ యుటిఎఫ్ అధ్యక్షులు శంకర్, టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆరేపల్లి విజయ కుమార్,ఎఫ్ ఏఓ వెంకట్ రమణారెడ్డి, విద్యాశాఖ కార్యాలయ పర్యవేక్షకులు వెంకటరమణ, సెక్టోరల్ అధికారులు రాజేశ్వర్, ప్రవీణ్, పదవ తరగతి పరీక్షల విభాగం సహాయకులు ఉమా మహేశ్వర్ రెడ్డి,రతన్ కుమార్, పరమేశ్వర్ పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో

# ఇద్దరికి తీవ్ర గాయాలు

**గుడిహత్నూర్, మార్చి 19 (ప్రభాత సమాచారం)**
మండల కేంద్రంలోని బస్టాండ్ సమీ పంలో ఆగి ఉన్న కంటేనర్‌ను అదిలాబాద్ వైపు వెళ్తున్న లారీ వెనుక నుండి ఢీకొట్టడంతో ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో లారీ డ్రైవర్, క్లీనర్‌కుగా యాలయ్యాయి. సమాచారం అందుకున్న ఎస్సై మహేందర్ సంఘటన స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు.లారీ డ్రైవర్, క్లీనర్‌ను అంబులెన్స్‌లో చికిత్స నిమిత్తం ఆదిలాబాద్‌లోని రిమ్స్ ఆసుపత్రికి తర లించారు.లారీ డ్రైవర్ మరొక లారీకి ఓవర్టేక్ చేయడం వలన ఈ ప్రమాదం సంభవించిందని స్థానికులు తెలిపారు. జాతీయ రహదారిపై ఇలా వరుస రోడ్డు ప్రమా దాలు జరగడంతో స్థానికులు భయాందోళనలకు గురువుతున్నారు.

# రేషన్ బియ్యం పట్టివేత

**ఉట్నూర్, మార్చి 19 (ప్రభాత సమాచారం)**
రేషన్ బియ్యాన్ని పట్టపగలే రేషన్ డీలర్ షాప్ నుంచి ఓ వ్యాపారికి అమ్ముతుండగా రెడ్ హ్యాండెడ్ గా పోలీసులు బుధవారం దాడి చేసి పట్టుకున్నారు. ఎస్సై మనోహర్ తెలిపిన వివరాల ప్రకారం మండలం కేంద్రంలోని అంగడిబజార్ ఏరియాలో రేషన్ డీలర్ కిష్టయ్య ఆయన వద్ద ఉన్న 20 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని మండల కేంద్రానికి చెందిన ఓ వ్యాపారికి పట్టపగలే వ్యానులో లోడ్ చేస్తున్నారు. కనీసం బియ్యం సంచులపై ఉన్న ప్రభుత్వ లేబుల్‌ను కూడా తొలగించకుండా అమ్ముతుండగా పక్క సమాచారం మేరకు దాడి చేసి పట్టుకున్నమన్నారు. ఈ దాడిలో 20 క్వింటాళ్ల బియ్యం సంచులను స్వాధీనం చేసు కుని పోలీస్ స్టేషన్ తరలించి బాధ్యులపై కేసు నమోదు చేసి నట్లు ఎస్సై తెలిపారు.

# బీఆర్ఎస్ నాయకుల అరెస్టు

**బోథ్, మార్చి 19 (ప్రభాత సమాచారం)**
మండలంలోని బిఆర్ఎస్ నాయకులు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడికి బయలుదేరుతున్న సమయంలో బోథ్ మండల బిఆర్ఎస్ నాయకులను ఎస్ఐ ప్రవీణ్, పోలీస్ సిబ్బంది వారిని మార్గ మధ్యలో అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలిం చారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లా డుతూ రాష్ట్ర పేద ప్రజలను మోసం చేస్తూ ఇస్తానన్న హామీలు నెరవేర్చకుండా ప్రజలను, రైతులను, యావత్ మహిళాలోకాన్ని మభ్యపెడుతున్న రేవంత్ సర్కార్‌కు వ్యతిరేకంగా బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న పోరాటానికి అక్రమంగా అరెస్టులు చేయడం మంచిది కాదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కొనసాగిస్తున్న నిరంకుశ పాలనకు రాష్ట్ర ప్రజలు చరమ గీతం పాడే రోజులు దగ్గర లోనే ఉన్నాయని అన్నారు. అరెస్ట్ అయిన వారిలో మాజీ సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు బండారి శ్రీధర్ రెడ్డి, బోథ్ మాజీ సర్పంచ్ సురేందర్ యాదవ్ ఉన్నారు.

# తాగునీటి సమస్యకు ముందస్తు చర్యలు

## మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, మార్చి 19 (ప్రభాత సమాచారం)**
తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని భీమారం మండలం దాంపూర్ గ్రామ పంచాయతీని ఆకస్మికంగా సందర్శించారు. అనంతరం జైపూర్ మండలంలోని సుందిళ్ల బ్యారేజ్, శివ్వారం గోదావరి పరివాహక ప్రాంతాల్లో తాసిల్దార్ వనజా రెడ్డి తో కలిసి పర్యటించారు. గ్రామంలో నీటి సౌకర్యం, ఇందిరమ్మ ఇండ్ల పనుల పురోగతి, అంగన్వాడీ కేంద్రాలను సందర్శిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేసవిలో ప్రజలకు త్రాగునీటి సమస్య లేకుండా ముందస్తు చర్యలు చేపట్టి ప్రణాళికబద్దంగా నిరంతరం త్రాగునీటిని సరఫరా చేసే విధంగా



చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశిం చారు. గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల పనులను సందర్శించి త్వరగా పూర్తి చేసే విధంగా గుత్తేదారుల సమన్వయంతో పనులు చేపట్టాలని తెలిపారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయానికి ఎదురుగా ఉన్న భవనం వివరాలు తెలుసుకొని ఉపయోగంలోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. పంట సాగుకు అవసరమైన సాగునీటిపై ప్రత్యేక చర్యలు తీసుకుంటామని కలెక్టర్ అన్నారు. అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ కుమార్ దీపక్ ఎల్ ఆర్ ఎస్ రుసుము ఆస్తిపన్ను అంశాలపై అధికారులతో చర్చించారు. లేఅవుట్ భూముల క్రమబద్ధీకరణలో భాగం గా ప్రభుత్వం చేపట్టిన ఎల్.ఆర్.ఎస్ పథకంలో అందించిన దరఖాస్తులతో అర్హులైన అభ్యర్థుల నుండి రుసుము ప్రక్రియ వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. సుందిళ్ళ, అన్నారం, గూడెం ఎత్తిపోతలు, ఇతర మధ్య, చిన్న తరహా ప్రాజెక్టుల నుండి నీటిని విడుదల చేసేందుకు ప్రణా ళిక రూపొందించాలని, నీల్వాయి ప్రాజెక్టు పనులు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ బన్సీ లాల్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి మధుసూదన్, పంచాయతీ అధికారి శ్రీపతి బాబురావు, ఎస్సై నాగరాజు, ఏసీఓ బాలయ్య, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శనగల కొనుగోలు ప్రారంభించాలని బీఆర్ఎస్ నాయకుల రాస్తారోకో

**ఆదిలాబాద్, మార్చి 19 (ప్రభాత సమాచారం)**
జైనథ్ మార్కెట్ యార్డులో శనగల కొనుగోళ్లు ప్రారంభించాలని బీఆర్ఎస్ నాయకులు బుధవారం జైనథ్ మండల కేంద్రంలో జాతీయ రహదా రిపై రాస్తారోకో నిర్వహించారు. మూడు రోజుల క్రితం కొనుగోళ్లు ప్రారంభమైనప్పటికీ.. కూలీల సమస్యలు తలెతడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ విషయమై బిఆర్ఎస్ నాయకులు పలువురు రైతులతో రాస్తారోకో చేపట్టి ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతు.. రైతులు కష్టపడి పండించిన ఛనగా పంటను విక్రయించుకునేం దుకు మార్కెట్ కు వస్తే కూలీల సమస్య నెలకొందని అధికారులు కొనుగోళ్లను బంద్ చేశారని అన్నారు. దీంతో మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై బైటాయించి కొనుగోళ్ళు ప్రారంభించకపోవడం పట్ల రైతులు తీవ్రస్థా యిలో అసహనం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నేతలు, అధి కారుల వైఖరిని నిరసిస్తూ నినాదాలు చేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని ఆందోళన కారులను సముదాయించే ప్రయత్నం చేశారు. రైతులకు ఇబ్బంది కలగకుండా వెంటనే కొనుగోళ్లను ప్రారంభించా లని బి ఆర్ ఎస్ నేతలు డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ హయంలో మాజీ మంత్రి జోగురామన్న చొరవతో అన్న దాతలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోళ్ళ ప్రక్రియ సాఫీగా



జరిగేదని గుర్తు చేశారు. ఇప్పటికైనా కొనుగోళ్లలో సమస్యలు తలెత్తకుండా రైతుల పంటను కొనుగోలు చేయాలనీ డిమాండ్ చేశారు. ఇందులో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గణేష్ యాదవ్, వెంకట్ రెడ్డి, భోజన్న, రామ్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ

**చింతలమానేపల్లి, మార్చి 19 (ప్రభాత సమాచారం)**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, అదనపు ఎస్పీ ప్రభాకర్ రావు, కాగజ్‌నగర్ డీఎస్పీ రామానుజంల ఆదేశాల మేరకు, కౌటాల సిఐ ముత్యం రమేష్ సూచనలతో, చింతలమనేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రిని ఎస్సై నరేష్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 10వ తరగతి విద్యార్థులు పరీక్షలను ఒత్తిడి లేకుండా రాయాలని అన్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉద్యాన నర్సరీ రైతులకు వరం

**ఉట్నూర్, మార్చి 19 (ప్రభాత సమాచారం)**
ఉట్నూర్ కేంద్రంగా ఐటీడీఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నర్సరీ బుధవారం ఉట్నూరు మండల కేంద్రంలోని రైతులకు వరంలాంటిదని హార్టికల్చర్, సెరికల్చర్ జిల్లా అధికారి సుధాకర్ అన్నారు. బుధవారం ఆయన హార్టికల్చర్ నర్సరీ సందర్శించారు. నర్సరీలో చేపడుతున్న వివిధ రకాల పనుల గురించి ఐటీడీఏ పీఎచ్ గుడిమల్ల సందీప్ కుమార్ వివరించారు. నర్సరీలో సాగులో ఉన్న మామిడి, నిమ్మ, జామ, పుచ్చ తోటలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. రైతులకు అవసరమైన ప్రదర్శన క్షేత్రాలు ఇక్కడ ఏర్పాటు చేసారని ప్రశంసించారు. నర్సరీలో పెంచుతున్న వివిధ రకాలైనటువంటి మొక్కలను మామిడి, విప్ప, మునగ మొక్కలను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో హా ర్టికల్చర్ ఆఫీసర్లు క్రాంతి కుమార్, నర్సరీ టీపీ అర్షిత, సీపీఎఫ్ ఎన్జీఓ ప్రతినిధులు ఉన్నారు.

## గంజాయిపై ఉక్కుపాదం



**ఆసిఫాబాద్, మార్చి 19 (ప్రభాత సమాచారం)**
ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, ఏఎస్పీ చిత్తరంజన్, సీఐ బుద్దే స్వామి ఆదేశాల మేరకు తిర్యాణి మండల నాయకపుగూడలో మేంద్రపు చిన్నయ్య భీమయ్య (41) ఇంట్లో గంజాయి ఉన్నదన్న నమ్మదగిన సమాచారంతో తిర్యాణి ఎస్ఐ శ్రీకాంత్ స్టేషన్ సిబ్బంది మరియు రెవెన్యూ సిబ్బందితో కలిసి బుధవారం రైడ్ చేసారు. దీంతో 875 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు.

## చేపల వేటకు వెళ్లి జాలరి మృతి

**లక్షెట్టిపేట, మార్చి 19 (ప్రభాత సమాచారం)**
ఇటిక్యాల గ్రామానికి చెందిన మేడి లింగయ్య అనే 65 సంవత్సరాల మత్స్య కారుడు మృతి చెందాడు. మృతుడు చేపలు పట్టి కుటుంబాన్ని పోషించుకుంటాడు. ప్రతి రోజు మాదిరిగా ఉదయం 5గంటలకు చేపలు పట్టేందుకు గోదావరికి వెళ్లి మధ్యాహ్నం వరకు ఇంటికి రాకపోవడంతో కుటుంబసభ్యులు గోదావరి వద్దకు వెళ్లి చూసే సరికి గోదావరి ఒడ్డున చనిపోయి ఉన్నాడు. తన మృతిపై ఎవరికి ఎలాంటి అనుమానం లేదు. ఎలా చనిపోయి ఉంటాడు అని తెలుపగలరని తన భార్య పద్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సతీష్ తెలిపారు.

## మూడో రోజుకు చేరిన దీక్షలు



**ఆదిలాబాద్, మార్చి 19 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ రూరల్ మండలం నిషాన్ ఘాట్, సర్వే నంబర్ 170 కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట చేపట్టిన దీక్షలు మూడో రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలకు బుధవారం ఏఐటీయూసీ రాష్ట్ర నాయకుడు కుంటాల రాములు మద్దతు తెలిపారు. నిరుపేద ప్రజలకు రోడ్డు, విద్యుత్తు, మంచినీటి సౌకర్యం, మౌలిక వసతులు కల్పించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## పెండింగ్ ప్రాజెక్టు నిధులు కేటాయించాలి



**ఆసిఫాబాద్, మార్చి 19 (ప్రభాత సమాచారం)**
జిల్లాను సస్యశ్యామలం చేసేందుకు సాగునీరు అందించలేకపోతున్న ప్రాజెక్టులకు 302 కోట్లు కేటాయిస్తే 86 వేల ఎకరాలకు సాగునీరు అందించవచ్చని వార్ధా ప్రాజెక్టుకు ఈ సంవత్సరమే శంకుస్థాపన చేసేలా నిధుల కేటాయింపు చేయాలని సీపీఎం నాయకులు ఉత్తమ్ కుమార్ రెడ్డిని బుధవారం కలిశారు. సీపీఎం మాజీ శాసన సభా పక్ష నేత జూలకంటి రంగారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బండారు రవికుమార్‌లు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

## కేసీఆర్ పార్క్‌లో విద్యార్థికి పాముకాటు

### ఆలస్యంగా వెలుగు చూసిన ఘటన - గుట్టుచప్పుడు కాకుండా పార్క్ మూసివేసిన అధికారులు

**చెన్నూరు, మార్చి 19 (ప్రభాత సమాచారం)**
చెన్నూర్ మున్సిపాలిటీ పరిధిలోని కేసీఆర్ పార్క్‌లో కాలక్షేపానికి ఆడుకునేందుకు వెళ్లిన విద్యార్థిని పాము కాటువేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. విద్యార్థి బంధువులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. సయ్యద్ సమీర్ స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్నాడు. ఈ నెల 15న అతని స్నేహితులతో కలిసి పార్కులో ఆడుకుంటుండగా సమీర్‌ను పాము కాటు వేసింది. ముందుగా స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి ప్రథమ చికిత్స అందించారు. వైద్యుల సూచన మేరకు మంచిర్యాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స అందించగా ప్రాణాలతో బయటపడ్డాడు.

### ఏరియాస్పత్రిని సందర్శించిన
## కాయకల్ప బృందం
### రోగులకు మెరుగైన సేవలందించడంలో పోటీ పాడాలి

**ముథోల్, మార్చి 19 (ప్రభాత సమాచారం)**
పట్టణంలోని ప్రభుత్వ ఏరియాస్పత్రిని కాయకల్ప బృందం బుధవారం సందర్శించింది. బృందం సభ్యుడు డాక్టర్ శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో రోగులకు అందుతున్న సేవలు, పారిశుధ్య నిర్వహణ, క్లినికల్ వేస్టేజ్, గడువు ముగిసిన మందుల గురించి తెలుసుకున్నారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ కాశీనాథ్, నర్సింగ్ ఉద్యోగులతో సమావేశమై మాట్లాడారు. రోగులకు మెరుగైన సేవలందించడంలో పోటీ పడేందుకు కాయకల్ప ర్యాంకులు ఇస్తుందని పేర్కొన్నారు. నాణ్యతా ప్రమాణాలు పరిశీలించి నివేదిక పంపిస్తామని తెలిపారు. కార్యక్రమంలో కాయకల్ప బృందం సభ్యులు హెడ్ నర్స్ సుజాత, ఫార్మసిస్ట్ శ్రీలత, మాణిక్యం, ఆస్పత్రి నర్సింగ్ సూపరింటెండెంట్లు చంద్ర సుజాత, రేఖ, విజయశ్రీ, మంజూష తదితరులున్నారు.

### రాష్ట్ర ప్రభుత్వం బొగ్గుగనుల
## టెండర్లలో పాల్గొనాలి

**మందమర్రి, మార్చి 19 (ప్రభాత సమాచారం)**
నూతన బొగ్గు గనులను దక్కించుకునేందుకు నిర్వహించే టెండర్లలో తెలంగాణ ప్రభుత్వం పాల్గొనాలని ఏఐటీయూసీ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం ఏరియాలోని కేకే-5 గనిపై నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. టెండర్లలో పాల్గొనాలనే విషయంపై సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం తరపున రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కలిసి విన్నవించినట్లు తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం టెండర్లలో పాల్గొనవద్దని చెప్పి ప్రైవేట్ వ్యక్తులకు రెండు గనులు అప్పగించిందని ఆరోపిస్తూ వాటిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పలువురు ఏఐటీయూసీలో చేరగా యూనియన్ కండువా లు కప్పి ఆహ్వానించారు. గని ఫిట్ కార్యదర్శి సంపత్ అధ్యక్షతన సమావేశంలో బ్రాంచ్ కార్యదర్శి సత్యనారాయణ, సుదర్శన్, శ్రీనివాస్, వెంకటేష్, బానయ్య, సాంబయ్య పాల్గొన్నారు.

### సింగరేణి సంస్థ
## దేశానికే తలమానికం



**మంచిర్యాల, మార్చి 19 (ప్రభాత సమాచారం)**
కారుణ్య నియామకాలలో భాగంగా శ్రీరాంపూర్ ఏరియాలో నియామకం పొందిన 52 మంది యువతీ-యువకులకు బుధవారం జనరల్ మేనేజర్ ఎం. శ్రీనివాస్ నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ సింగరేణి సంస్థ కారుణ్య నియామకాలు చేపడుతూ ఎంతో మందికి ఉపాధి కల్పిస్తుందని, దక్షిణ భారతదేశంలోనే సింగరేణి సంస్థ దేశానికే తలమానికంగా ఉందన్నారు. ఉద్యోగంలో చేరుతున్న వారు గైర్హాజరు కాకుండా ఉద్యోగం చేసుకోవాలన్నారు.

## ఎల్ఆర్ఎస్ సద్వినియోగం చేసుకోవాలి

**ముథోల్, మార్చి 19 (ప్రభాత సమాచారం)**
మార్చి 31 వరకు ఎస్ఆర్ఎస్ ఫీజును చెల్లిం చుకోవాలని భైంసా మున్సిపల్ కమిషనర్ రాజేష్ కుమార్ సూచించారు. మునిసిపాలిటీలో ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్న వినియోగదారుల కోసం ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశారు. ఆన్‌లైన్ ద్వారా ఫీజును చెల్లించాలన్నారు. ప్రభుత్వం మార్చి 31 లోపు ఫీజు చెల్లించిన వారికి 25 శాతం మినహాయింపు ఉందని తెలిపారు. ఈ అవకాశాన్ని అందరు సద్వినియోగం చేసు కోవాలని సూచించారు.

## సురేష్ కుటుంబానికి ఆర్థిక సాయం

**దండేపల్లి, మార్చి 19 (ప్రభాత సమాచారం)**
దండేపల్లి మండల కేంద్రానికి చెందిన యువకుడు అరికె సురేష్ ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబ సభ్యులకు యువ చైతన్య యూత్ సభ్యుల సహకారంతో 9,100 రూపాయల ఆర్థిక సహాయం బుధవారం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువ చైతన్య యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ గొళ్ళ రవి, ప్రెసిడెంట్ కుమారస్వామి గౌడ్, సభ్యులు గోవికారి రాజు, రాజు, సునీల్, గోళ్ళ రాజు తదితరులు పాల్గొన్నారు.



# సహాయ ఉపకరణాలు వినియోగించుకోవాలి

## కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేశ్ దోత్రే



ఆసిఫాబాద్, మార్చి 19 (ప్రభాత సమాచారం)
దివ్యాంగ విద్యార్థులు సహాయ ఉపకరణాలను వినియోగించుకోవా లని కలెక్టర్ వెంకటేశ్ దోత్రే అన్నారు. జిల్లా కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో బుధవారం అలింకో సంస్థ ఆధ్వర్యంలో దివ్యాంగ విద్యార్థులకు ట్రైసైకిళ్లు, వినికిడి యంత్రాలు, స్టడీ చైర్లు అందజేశారు. కలెక్టర్ మాట్లాడుతూ అలింకో సంస్థ జిల్లాలోని అన్ని పాఠశాలలను సందర్శించి 136 మంది దివ్యాంగులను గుర్తించిందన్నారు. వీరికి అవసరమైన సహాయ ఉపక రణాలు అందించడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. అంగవైకల్యం కలిగిన వారు తమ పనులు స్వయంగా చేసుకోవడానికి ఈ ఉపకరణాలు దోహదపడతాయని తెలిపారు. దివ్యాంగులపై చిన్నచూపు చూడకుండా వారిని గౌరవించాలని సూచించారు. కార్యక్రమంలో అలింకో సంస్థ ఫైనాన్షియల్ అధికారి దేవాజీ, పరీక్షల నిర్వహణ అధికారి ఉదయ్ బాబు, ఎంఈవో సుభాష్, జిల్లా సైన్స్ అధికారి మధుకర్ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

ఖానాపూర్, మార్చి 19 (ప్రభాత సమాచారం)
ఎస్సీ వర్గీకరణ, బీసీల 42 శాతం బిల్లు ఆమోదింప జేసిన సందర్భంగా ఖానాపూర్ లో కాంగ్రెస్ శ్రేణులు బుధవారం సంబరాలు జరుపుకున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి, జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి సీతక్క, ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు చిత్రపటాలకు నాయకులు క్షీరాభిషేకం చేసి నినాదాలు చేశారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఈ సందర్భంగా తెలిపారు. ఏఎంసీ చైర్మన్ పడిగెల భూషణ్, ఎఫ్ఏసీఎస్ చైర్మన్ సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

## శాఖాహార జంతువుల గణనపై అవగాహన

జన్నారం, మార్చి 19 (ప్రభాత సమాచారం)
శాఖాహార జంతువులను లెక్కించడం, వాటిని గుర్తించడంపై అటవీశాఖ సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. ఇందన్‌పల్లి రేంజ్ రేంజ్ అధికారి కారం శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం అడవిలో పలు ప్రాంతాల్లో అవగాహన కల్పించారు. వన్యప్రాణుల గణనపై హైదరాబాద్ టైగర్ కన్జర్వేషన్ సొసైటీ సభ్యుడు ఎల్లం తెలియజేశారు. ప్రతీ బీట్ రెండు కిలోమీటర్ల మేర ట్రాన్సెక్ట్ లైన్ ఏర్పాటు చేసుకుని, లైన్ నేరుగా కనిపించిన జంతువులు, ఆనవాళ్లు, మలం, అడుగులు, చెట్లపై పడిన వెంట్రుకలు తదితర వివరాలను సేకరించి వన్యప్రాణులను లెక్కించాలని రేంజ్ అధికారి తెలిపారు. అన్ని రేంజ్లలో శిక్షణ సాగుతుందని తెలిపారు.

## ఇంటర్ పరీక్షలకు 367 మంది విద్యార్థులు గైర్హాజరు



నిర్మల్, మార్చి 19 (ప్రభాత సమాచారం)
నిర్మల్ జిల్లాలోని 23 పరీక్ష కేంద్రాల్లో బుధవారం నిర్వహించిన ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం పరీక్షకు 367 మంది విద్యార్థులు గైర్హాజరు అయినట్లు డీఐఈఓ పరుశురాం తెలిపారు. మొత్తం 6,416 మందికి 6,049 మంది విద్యార్థులు పరీక్ష రాశారు. పరీక్షను ప్రశాంతంగా నిర్వహించినట్లు తెలిపారు.

## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

ఆసిఫాబాద్, మార్చి 19 (ప్రభాత సమాచారం)
బీసీ కులగణన చేసి 42% రిజర్వేషన్, మాదిగల వర్గీకరణ చేసి, యువతకు యువ వికాసం ద్వారా 3 లక్షల రుణాలు అందిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో బిల్లు తీర్మానం పెట్టిన సందర్భంగా బుధవారం వాంకిడి మండల కేంద్రంలో కాంగ్రెస్ అధ్యక్షులు నారాయణ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసారు. దీంతో పలువురు హర్షం వ్యక్తం చేశారు.



## అడవులు కాలితే పర్యావరణానికి ముప్పు

చెన్నూరు, మార్చి 19 (ప్రభాత సమాచారం)
అడవులు, ప్లాంటేషన్ కాలితే చిన్నచిన్న జీవరాశులు చనిపోవడమే కాకుండా పర్యావరణానికి నష్టం వాటిల్లుతుందని అటవీ అభివృద్ధి సంస్థ మంచిర్యాల రేంజ్ ప్లాంటేషన్ మేనేజర్ సురేశ్ కుమార్ పేర్కొన్నారు. వేసవికాలంలో అటవీ ప్రాంతంలో అగ్నిప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై బుధవారం మండలంలోని పొన్నారం నీలగిరి ప్లాంటేషన్ సమీపంలోని చాకెపల్లిలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడవులు, ప్లాంటేషన్ మీదుగా రాకపోకలు సాగించే వారు సిగరెట్, బీడీలు తాగి నిర్లక్ష్యంగా పడేయవద్దన్నారు. అటవీ ప్రాంతానికి సమీపంలో పొలాలు ఉన్న వారు సాగు తర్వాత మిగిలిన గడ్డి, చెత్తను తగులబెట్టి నిర్లక్ష్యంగా వదిలేస్తున్నారన్నారు. దీంతో గాలులు వీచిన సమయంలో ఆ మంటలు అడవిలోకి వెళ్లే ప్రమాదం ఉందన్నారు. ప్రమాదవశాత్తు అటవీ ప్రాంతంలో మంటలు చెలరేగితే అధికారులకు సమాచారం అందించి అడవుల పరిరక్షణకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ సూపర్వైజర్ శ్రీనివాస్, వాచర్ ఓదెలు, సంజీవ్ పాల్గొన్నారు.

## గోండు గోవారిలను ఎస్టీ జాబితాలో చేర్చాలని వినతి



ఆదిలాబాద్, మార్చి 19 (ప్రభాత సమాచారం)
జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఉన్న గోండు గోవారిలను తెలంగాణ రాష్ట్రంలో ఏకులంలోనూ చేర్చకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నామని తమను ఎస్టీ సామాజిక వర్గంలో చేర్చాలని వారు కోరారు. ఈ విషయమై ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఆధ్వర్యంలో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్, మంత్రి శ్రీనివాస్ రెడ్డిలకు బుధవారం వినతిపత్రం అందజేశారు. తమ కులాన్ని జాబితాలో చేర్చకపోవడంతో తమ పిల్లలు చదువుకోలేకపోతున్నారని వారికి వివరించారు.

## 21లోగా బ్యాంక్ ఖాతా వివరాలు అందజేయాలి

### జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎ. పురుషోత్తం

మంచిర్యాల, మార్చి 19 (ప్రభాత సమాచారం)
కేంద్ర ప్రభుత్వం వెనుకబడిన తరగతుల విద్యార్థులకు అందించే ఫీజు రియంబర్స్మెంట్లో జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు తమ వాటాను పొందేందుకు తమ బ్యాంక్ ఖాతా వివరాలు, పాస్బుక్ పత్రులను ఈ నెల 21వ తేదీ లోగా జిల్లాలోని నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ కార్యాలయంలో అందించి ఆన్‌లైన్‌లోపొందుపర్చుకోవాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎ.పురుషోత్తం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి కళాశాల తమ లెటర్‌హెడ్ వివరాలతో పాటు స్టేట్మెంట్ ప్రతిని జతపరిచి అందించాలన్నారు.

## ఆదిలాబాద్ ఎస్పీని కలిసిన ఉర్దూ జర్నలిస్టులు

ఆదిలాబాద్, మార్చి 19 (ప్రభాత సమాచారం)
ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్‌ను బుధవారం తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ సభ్యులు కలిశారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు షాహిద్ అహ్మద్ ఎస్పీకి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించారు. సోషల్ మీడియాలో వదంతులు వ్యాప్తి చేసే వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. యూనియన్ సభ్యులు మహబూబ్, అన్వర్, అస్మాత్ అలీ, ఖిజార్, అమీమ్ షరీఫ్, ఆశ్వక్ ఉన్నారు.



## మాదిగ సంఘ భవనానికి స్థలం కేటాయించాలని వినతి



నిర్మల్, మార్చి 19 (ప్రభాత సమాచారం)
నిర్మల్ జిల్లా కేంద్రంలో మాదిగ సంఘ భవనానికి స్థలం కేటాయించాలని కోరుతూ డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావుకు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో అన్ని కుల సంఘాలకు భవనాలు ఉన్నాయని మాదిగ కుల సంఘానికి భవనం లేక పోవడంతో వివిధ కార్యక్రమాలు నిర్వహించుకోలేకపోతు న్నామని తెలిపారు. వెంటనే స్థలం కేటాయించి భవనానికి నిధులు మంజూరు చేయాలని విన్నవించారు.

## భార్య కాపురానికి రావడం లేదని ఆత్మహత్య

నెన్నెల, మార్చి 19 (ప్రభాత సమాచారం)
భార్య కాపురానికి రావడం లేదని భర్త ఆత్మహత్య చేసుకున్న సంఘటన చిత్తాపూర్లో చోటు చేసుకుంది. ఎస్సై ప్రసాద్ తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన మగ్గిడి రాజకుమార్(30)కు మంచిర్యాలకు చెందిన లావణ్యతో 2018లో వివాహమైంది. దంపతులకు ఇద్దరు కుమారులు సంతానం. మద్యానికి బానిసైన రాజ్కుమార్ తరచూ ఇంట్లో భార్యతో గొడవ పడేవాడు. గొడవ జరిగినప్పుడల్లా భార్య పుట్టింటికి వెళ్లగా సర్దిచెప్పి ఇంటికి తీసుకువచ్చేవాడు. 14న రాత్రి మద్యం సేవించిన రాజకుమార్ భార్యతో గొడవ పడటంతో పుట్టింటికి వెళ్లిపోయింది. అప్పటి నుంచి మద్యం మరింత ఎక్కువగా తాగుతుండేవాడు. భార్య రాదేమోనని బాధతో తాగిన మైకంలో మంగళవారం గడ్డి మందు తాగాడు. గమనించిన సోదరుడు ప్రసాద్ మంచిర్యాల ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎంకు తీసుకెళ్లగా చికిత్స పొందుతూ అదేరోజు రాత్రి మృతి చెందాడు. మృతుని తల్లి బాలక్క ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై వివరించారు.

## ఆటో ఢీకొని మహిళకు గాయాలు

బెజ్జూర్, మార్చి 19 (ప్రభాత సమాచారం)
ఆటో ఢీకొని మహిళకు గాయాలైన సంఘటన మండల కేంద్రంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు చిన్న సిద్దాపూర్‌కు చెందిన రేసేసత్యబాయి బుధవారం మండల కేంద్రంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంక్‌కు వచ్చి ఇంటికి వెళ్తున్న క్రమంలో మండల కేంద్రానికి చెందిన గోర ఇంట్ల రమేశ్ మద్యం మత్తులో ఆటో నడుపుతూ రోడ్డు దాటుతున్న సత్యబాయిని ఢీకొట్టాడు. తీవ్రగాయాలు కావడంతో స్థానికులు కాగజ్ నగర్ ఆసుపత్రికి తీసుకెళ్లగా అక్కడి నుంచి మెరుగైన వైద్యంకోసం మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బాధితురాలి కుమార్తె కొట్రంగి పావని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు.

## చట్టాలపై అవగాహన ఉండాలి

ఆదిలాబాద్, మార్చి 19 (ప్రభాత సమాచారం)
ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం స్థానిక యాదవ సంఘ భవనంలో యాక్టివ్ కన్స్యూమర్ ఫోరం జిల్లా అధ్యక్షులు ఏల్పుల్ వార్ సత్యనారాయణ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్కెట్‌లో జరుగుతున్న మోసాలపై ప్రజలు జాగ్రత్తగా ఉండాలని వీటికి చెక్ పెట్టాలంటే ప్రతి వినియోగదారుడు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని మార్కెట్‌లో ప్రతి వస్తువు కల్తీ అయ్యాయన్నారు.





# చిరంజీవికి ముద్దు పెట్టిన మహిళా అభిమాని

యూకే పార్లమెంట్‌లో లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు అందుకోవడానికి మెగాస్టార్ చిరంజీవి లండన్ చేరుకున్నారు. దీంతో అక్కడి హీత్రూ విమానాశ్రయంలో చిరుకు అభిమానులు, తెలుగు ప్రవాసుల నుంచి ఘన స్వాగతం లభించింది. ఈ క్రమంలో మెగాస్టార్‌కు బుగ్గపై ఓ మహిళా అభిమాని ముద్దు పెట్టి తన అభిమానాన్ని చాటారు. ఇందుకు సంబంధించిన ఫొటో బయటకు రావడంతో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. కాగా, 'చిన్నప్పుడు చిరంజీవి దగ్గరకు తీసుకెళ్లాలని అల్లరి చేసిన నేనే, మా అమ్మను మెగాస్టార్ దగ్గరకు తీసుకెళ్లా" అని ఆ లేడీ ఫ్యాన్ కుమారుడు 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా తన ఆనందాన్ని పంచుకున్నారు. చిరంజీవిని యూకే పార్లమెంట్‌లో జీవిత సాఫల్య పురస్కారంతో సత్కరించనున్నారు. నాలుగు దశాబ్దాలకు పైగా సినిమాల ద్వారా కళారంగానికి, సమాజానికి చేసిన సేవలకుగానూ బ్రిటన్ కి చెందిన అధికార లేబర్ పార్టీ ఎంపీ నవేందు మిశ్రా... మెగాస్టార్‌ను ఇతర ఎంపీల సమక్షంలో సన్మానించనున్నారు.



మమిత బైజు

# ఎల్-2 ఎంపురాన్ నుంచి పోస్టర్



## పవర్ ఫుల్ లుక్‌లో మోహన్ లాల్

మలయాళ మెగా స్టార్ మోహన్ లాల్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'ఎల్ 2: ఎంపురాన్'. బ్లాక్ బస్టర్ చిత్రం లుసిఫర్ కి సీక్వెల్‌గా తెరకెక్కుతున్న ఈ మూవీకి పృథ్వీరాజ్ సుకుమారన్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే షూటింగ్ కంప్లీట్ చేసుకున్న ఈ మూవీ మార్చి 27న మలయాళంతో పాటు తమిళం, తెలుగు, కన్నడ, హిందీ భాషల్లో ప్రేక్షకుల ముందుకు రానుంది. దీంతో సినిమా నుంచి వరుస అప్ డేట్స్ ఇస్తూ సందడి చేస్తున్నారు చిత్ర బృందం. ఇందులో భాగంగా తాజాగా ట్రైలర్ అప్‌డేట్ ఇచ్చాడు మోహన్ లాల్. "ఎల్ 2: ఎంపురాన్' ట్రైలర్ గురువారం మలయాళం, తమిళం, హిందీ, తెలుగు, కన్నడలో రాబోతుంది. చూస్తూ ఉండండి!' అని అఫీషియల్ అనౌన్స్‌మెంట్ ఇస్తూ.. ఓ పవర్ ఫుల్ పోస్టర్ ను రిలీజ్ చేశారు. ఈ పోస్టర్‌లో మోహన్ లాల్ సీరియస్‌గా చూసుకుంటూ మెట్లపై నుంచి వస్తుండగా.. చుట్టూ మంటలు వ్యాపించి ఉన్నాయి. ప్రజెంట్ ఈ పోస్టర్ వైరల్ అవుతుండగా.. మోహన్ లాల్ లుక్‌కు ఫిదా అవుతున్నారు ఫ్యాన్స్. ఆశీర్వాద్ సినిమాస్, శ్రీ గోకులం మూవీస్ అండ్ లైకా ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రంలో మోహన్ లాల్ తో పాటు పృథ్వీరాజ్ సుకుమారన్, టోవినో థామస్, ఇంద్రజిత్ సుకుమారన్, మంజు వారియర్, అభిమన్యు సింగ్, జెరోమ్ ఫ్లిన్, ఎరిన్ ఎబౌనీ అండ్ సూరజ్ వెంజరమూడు తదితరులు ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు.



ప్రియాంక చోప్రా

# ధనుష్‌తో జతకట్టనున్న బైజు

మలయాళ బ్యూటీ మమిత బైజు తెలుగులో వచ్చిన 'ప్రేమలు' మూవీతో ఓవర్ నైట్ స్టార్‌డమ్ అందుకుంది. ఆమె నటనకు దర్శకధీరుడు రాజమౌళి కూడా ఫిదా అయ్యారు. అలాగే తన అందం, అభినయంతో తెలుగు కుర్రాళ్ల మనసు గెలుచుకుంది. చేసింది ఒక్క సినిమానే అయినా ఈ బ్యూటీ క్రేజ్ అమాంతం పెరిగిపోయింది. దీంతో వరుస ఆఫర్లు క్యూ కడుతున్నాయి. అలా విష్ణు విశాల్, మాస్ మహారాజ్ రవితేజ, ప్రదీప్ రంగనాథన్ వంటి హీరోల సరసన నటించే ఛాన్స్ కొట్టేసింది. ఈ నేపథ్యంలో మరో సినిమాకు ఓకే చేసినట్లు ఓ న్యూస్ నెట్టింట వైరల్ అవుతుంది. కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ తో సినిమా చేస్తోందని వార్తలు వినిపిస్తున్నాయి. అయితే వీరిద్దరు జంటగా నటిస్తున్న చిత్రానికి 'పోర్ థోజిల్' ఫేమ్ డైరెక్టర్ విఘ్నేష్ రాజా దర్శకత్వం వహిస్తున్నాడు. అయితే భారీ యాక్షన్ ఎంటర్ టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రానికి వేల్స్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.



# టచ్ మీ నాట్ ట్రైలర్ రిలీజ్

టాలీవుడ్ నటుడు నవదీప్, కన్నడ హీరో దీక్షిత్ శెట్టి, కోమలి ప్రసాద్, పూనచ తదితరులు ప్రధాన పాత్రల్లో నటిస్తున్న లేటెస్ట్ వెబ్ సిరీస్ 'టచ్ మీ నాట్'. క్రైమ్ థ్రిల్లర్ బ్యాక్ డ్రాప్‌లో తెరకెక్కిన ఈ సిరీస్‌కు 'అశ్వత్థామ' ఫేమ్ డైరెక్టర్ రమణ తేజ తెరకెక్కిస్తున్నారు. ఈ సిరీస్ ఏప్రిల్ 4 నుంచి ప్రముఖ ఓటీటీ సంస్థ జియో హాట్‌స్టార్ లో స్ట్రీమింగ్ కాబోతున్నట్లు అనౌన్స్ చేస్తూ.. ట్రైలర్‌ను రిలీజ్ చేశారు మూవీ టీమ్. 'అందరికీ లైఫ్‌లో కొన్ని సీక్రెట్స్ ఉంటాయి. కానీ, కొన్ని ప్రాణం కన్నా చాలా జాగ్రత్తగా కాపాడుకోవాలి. మరి ఈ కేసుని ఎలా డీల్ చేద్దాం అనుకుంటున్నావు.. సైకోమెట్రీ.. అంటే ఏంటీ దేవికా' అని ఇద్దరు అమ్మాయిల వాయిస్ ఓవర్ తో స్టార్ట్ అయిన ఈ ట్రైలర్ ఆసక్తిని రేకెత్తిస్తోంది. 'ఈ పిల్లాడు చనిపోయిన వాళ్లను ముట్టుకుని చంపింది ఎవరు అనేది చెప్తాడంట' అనే డైలాగ్‌తో సైకోమెట్రీ తెలిసిన వ్యక్తిగా దీక్షిత్ శెట్టి ఎంట్రీ ఇస్తాడు. ఇలా ట్రైలర్ మొత్తంలో కొన్ని కేసులు, క్రైమ్ యాక్షన్ సీన్స్, సస్పెన్స్ ఇంట్రెస్టింగ్‌గా అనిపిస్తున్నాయి. ఇక 'ఈ గేమ్ ఎండ్ అవ్వాలంటే మనిద్దరిలో ఎవరో ఒకరి లైఫ్ ఎండ్ అవ్వాలి' అనే డైలాగ్‌తో ముగిసిన ఈ ట్రైలర్ 'టచ్ మీ నాట్' సిరీస్‌పై క్యూరియాసిటీని పెంచుతోంది.

# డబ్బులు ఊరికే తీసుకోరు

మహేశ్ బాబు, రాజమౌళి కాంబోలో రూపొందుతున్న సినిమాలో ప్రియాంక కీలక రోల్ గా నటిస్తున్నారు. ఒడిశాలో షూటింగ్ అయిపోవడంతో ప్రియాంక చోప్రా న్యూయార్క్ బయలుదేరింది. తాజా పోస్ట్ లో షూటింగ్ లొకేషన్స్, దారి పొడవు అందాలు అన్నింటిని చిత్రీకరించి షేర్ చేసింది. ఒడిశా కోరాపుట్ నుంచి వైజాగ్ వరకు కార్ లో వచ్చి వైజాగ్ టు ముంబై, ముంబై టు న్యూయార్క్ వెళుతున్నట్టు ప్రియాంక చోప్రా తెలిపారు. అలానే దారిలో జరిగిన విషయాన్ని వివరించింది. జామకాయలు అమ్మే ఒక మహిళా తన వద్ద ఉన్న కాయలు 150 రూపాయలు అని చెప్తే 200 ఇచ్చి చిల్లర ఉంచుకోమంటే చిల్లర లేకపోవడంతో ఇంకొన్ని కాయలు ఇచ్చింది. వర్కింగ్ ఉమెన్ ఛారిటీ కదా డబ్బులు తీసుకోరు అంటూ ప్రియాంక చోప్రా తెలిపింది. ఇక ఒడిశా నుంచి వైజాగ్ దారిలో వస్తుండగా పక్కన కాలువలు, పొలాలు, రోడ్లు, షూటింగ్ సెట్ లో తీసుకున్న ఫోటోలు, వీడియోలు అన్నింటిని సోషల్ మీడియాలో షేర్ చేసింది ప్రియాంక.



# లేడీ దర్శకురాలితో నిహారిక ఫీచర్ ఫిల్మ్

మెగా డాటర్ నిహారిక కొణిదల తన పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్ లో రెండో సినిమాకు సిద్ధమవుతున్నారు. ఈ బ్యానర్‌లో గతేడాది మొదటి సినిమాగా కమిటీ కుర్రోళ్లు చిత్రం వచ్చింది. నిర్మాతగా నిహారిక తొలి చిత్రంతోనే గ్రాండ్ సక్సెస్ అందుకున్నారు. ఇప్పుడు రెండో సినిమాను ఫిమేల్ డైరెక్టర్ మానస శర్మతో చేయబోతున్నారు. మానస శర్మ గతంలో పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్ లో క్రియేటివ్ డైరెక్టర్ గా 'ఒక చిన్న ఫ్యామిలీ స్టోరీ', అలాగే డైరెక్టర్‌గా 'బెంచ్ లైఫ్' చేశారు. ఇప్పుడు మానస శర్మ పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్ లో 3వ ప్రాజెక్టుగా ఫీచర్ ఫిల్మ్ చేస్తున్నారు. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన పూర్తి వివరాలు త్వరలో వెల్లడికానున్నాయి.





# అభివృద్ధి మాట.. సంక్షేమ బాట

బడ్జెట్ 2025-26

- రాష్ట్ర బడ్జెట్‌పై మిశ్రమ స్పందన
- జిల్లా ప్రాజెక్టులకు కేటాయింపులు ఇలా..
- సంక్షేమానికి పెద్దపీట అంటున్న కాంగ్రెస్
- ప్రాణహిత- చేవెళ్ల'కు రూ.32.2 కోట్లు..
- మిగతా ప్రాజెక్టులకు అరకొర నిధులు
- సంక్షేమ పథకాలపైనే ప్రభుత్వం దృష్టి
- ఇందిరాగిరి జల వికాసంతో పథకం ద్వారా పోడు రైతులకు లబ్ధి
- విద్య, వైద్యం, పరిశ్రమల ఊసే లేదు
- మంచిర్యాల నగరాభివృద్ధికి ఊరట..

**ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క బుధవారం అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన ఆశల బడ్జెట్‌పై ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వాసుల్లో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కొన్నింట్లో మోదం.. మరి కొన్నింట్లో భేదం అన్న చందంగా బడ్జెట్ ఉందని జిల్లా వాసులు అంటున్నారు. బడ్జెట్‌పై అధికార పార్టీ నేతలు ప్రశంసలు కురిపిస్తుంటే ప్రతిపక్షాలు విమర్శలు కురిపిస్తున్నాయి. పెండింగ్‌లో ఉన్న అనేక ప్రాజెక్టులు, అభివృద్ధి పనులు సహా ఆదివాసీలు, గిరిజనుల సంక్షేమం ముందుకు సాగుతుందన్న ఆశాభావం జిల్లా వాసుల్లో వ్యక్తమవుతున్నది. బడ్జెట్ వ్యవసాయం, సాగునీటిపారుదల విద్య, వైద్యం, అటవీ గ్రామీణాభివృద్ధి, పట్టణాభివృద్ధి వంటి రంగాలకు ఊతం ఇస్తుందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈసారి బడ్జెట్‌లో రూ.17వేల కోట్లకు పైగా నిధులు కేటాయించడంతో ఉమ్మడి ఆదిలాబాద్ గిరిజనంలో హర్షం వ్యక్తమవుతున్నది. సాగునీటి ప్రాజెక్టులకు బడ్జెట్‌లో భారీ మొత్తంలో ప్రవేశపెట్టిన నేపథ్యంలో సాగునీటి రంగానికి పెద్దపీట వేసిన నేపథ్యంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులకు మోక్షం కలుగుతుందన్న జిల్లా వాసుల్లో ఉంది.**

*- ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి*

**ఆదిలాబాద్ :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై మిశ్రమ స్పందన వ్యక్తమవుతుంది. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇది అన్నివర్గాల ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రవేశపెట్టిన పద్దుగా కితాబు ఇచ్చుకుంటుండగా, ఆరు గ్యారెంటీల అమలు ఏదని బీఆర్ఎస్, బీజేపీలు అధికార పార్టీని ప్రశ్నిస్తున్నాయి. ఇదిలా ఉంటే జిల్లాలోని ప్రాజెక్టులకు ఈ బడ్జెట్‌లో నిధులు కేటాయించారు. కొరటా-చనాఖ ప్రాజెక్ట్ నిర్మాణంలో కమ్ముకున్న నీలినీడలు ఇకనైన తొలుగుతాయా చూడాల్సిందే. ప్రధానంగా భూసేకరణ వేగిరంగా జరగాల్సి ఉంది. అలాగే కుప్టి ప్రాజెక్టుకు స్వల్పంగా నిధులు కేటాయించారు. గత బడ్జెట్‌లోనూ ఈ ప్రాజెక్టుకు నిధులు కేటాయించినా ఆచరణలో మాత్రం విడుదల చేయలేదు. సాత్నాల, మత్తడివాగు ప్రాజెక్టల కోసం కూడా నిధుల కేటాయించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అసెంబ్లీలో రెండోసారి బడ్జెట్‌ను బుధవారం ప్రవేశపెట్టారు. డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్ర మార్క 2025-26 సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ పద్దును చదివారు. శాఖల వారీగా కేటాయింపులను వివరించారు.

**రైతు సంక్షేమం కోసం..**

రైతు భరోసా కోసం అన్నదాతకు ఏడాదికి ఎకరానికి రూ. 12వేల చొప్పున అందజేయనున్నట్లు వివరించారు. ఇందులో భాగంగా జిల్లాలోని లక్షకు పైగా రైతులకు ప్రయోజనం చేకూరనుంది. అలాగే వ్యవసాయ పెట్టుబడుల కోసం ప్రత్యేక ప్రోత్సాహకాలు అందించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. మార్కెట్ యార్డుల్లో ఆధునిక వసతులు, నూతన సదుపాయాలకు నిధులు కేటాయించనున్న ట్లు వివరించారు. విత్తనాలు, ఎరువుల కొనుగోలుకు ప్రత్యేక సబ్సిడీ ఇవ్వనున్నట్లు వివరించారు. అయిల్‌ఫాం సాగుకు ప్రోత్సాహం అందించనున్నట్లు తెలిపారు. పశుసంవర్ధక శాఖకు కేటాయించిన నిధులతో లబ్ధిదారులకు వివిధ సంక్షేమ పథకాలు అందేందుకు అవకాశముంది. నీటిపారుదల శాఖకు కేటాయించిన నిధుల్లో జిల్లాలోని ప్రాజెక్టులకు దక్కనున్నాయి.

రోడ్లు భవనాల శాఖకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. అయితే హైబ్రిడ్ మోడల్లో 40 శాతం ప్రభుత్వం, 60 శాతం ప్రైవేట్ నుంచి నిధులు సేకరించి రోడ్ల నిర్మాణానికి వెచ్చించనున్నట్లు వెల్లడించింది. పంచాయతీరాజ్ శాఖకు కేటాయింపులతో పీఆర్ పరిధిలోని రోడ్లకు కూడా మహర్దశ కలగనుంది. గతేడాది వర్షాకాలంలో కురిసిన అధిక వర్షాలతో జిల్లాలో చాలాచోట్ల రోడ్లు దెబ్బతిన్నాయి.. వీటి మరమ్మతులకు నిధులు వెచ్చించనున్నారు. మహిళ, శిశు సంక్షేమంలో భాగంగా ఇందిరమ్మ ఇళ్లను మహిళల పేరిట మంజూరు చేస్తున్నారు. తొలివిడతలో నియోజకవర్గానికి 3500 చొప్పున మంజూరు కాగా జిల్లాకు దాదాపు 8000 ఇళ్లకు సంబంధించిన నిధులు మంజూరు కానున్నాయి. అలాగే యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలల్లో బాలికలకు ఉచిత ఐఐటీ, నీట్ కోచింగ్ ఇవ్వనున్నట్లు వివరించారు.

**మంచిర్యాల :** రాష్ట్ర బడ్జెట్ జిల్లా వాసులను నిరాశపర్చింది. ప్రత్యేకంగా నిధుల కేటాయింపులేవి లేకపోయినా మంచిర్యాల నగరాభివృద్ధి, పలు సాగునీటి ప్రాజెక్టులకు నిధుల ప్రతిపాదన కొంత ఊరటనిస్తోంది. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క బుధవారం అసెంబ్లీలో 2025-26 ఆర్థిక సంవత్సర బడ్జెట్ను ప్రవేశపెట్టారు. ఇందులో జిల్లాకు ప్రత్యేక కేటాయింపులేవీ జరగలేదు. స్థానిక ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గ అభివృద్ధి కోసం పలు ప్రతిపాదనలు చేసినా ఆ మేరకు నిధులు రాబట్టలేకపోయారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. విద్య, వైద్యం, ఉపాధి, పరిశ్రమలు తదితర రంగాల్లో జిల్లా ప్రస్తావన కనిపించలేదు. ప్రత్యేక యూనివర్సిటీ, కాలేజీల ఏర్పాటుపైనా నిరాశే ఎదురైంది.

**నగరాభివృద్ధికి నిధులు..**

కార్పొరేషన్‌గా అప్‌గ్రేస్ చేసిన మంచిర్యాల నగరాభివృద్ధి కోసం నిధులు ప్రతిపాదించారు. రాష్ట్రంలో మహబూబ్ నగర్, కొత్తగూడెం, పాల్వంచ మున్సి పాలిటీలతోపాటు మంచిర్యాల కార్పొరేషన్‌కు మూడు పథకాల్లో భాగంగా మొత్తం రూ.998కోట్లు కేటాయించారు. జిల్లా కేంద్రానికి ఎంత మొత్తం కేటాయిస్తారనేది అనేది స్పష్టత రావాల్సి ఉంది. దీంతో జిల్లా కేంద్రంలో మాస్టర్న్ అభివృద్ధి తోపాటు నగర వృద్ధికి దోహదపడనున్నాయి. మంచిర్యాల నగర ముంపు రక్షణ కోసం గోదావరి బ్యాక్ వాటర్ ముంపు కోసం రూ.100కోట్లు కేటాయించారు. అయితే రాళ్లవాగుపై రక్షణ గోడకు రూ.255 కోట్ల ఖర్చుతో నిర్మించాల్సి ఉండగా, తాజాగా ఈ మేరకు నిధులు కేటాయించారు.

**సంక్షేమ పథకాలతోనే ఊరట..**

రాష్ట్రంలో అమలు చేయనున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలతోనే జిల్లా ప్రజలకు ఊరట కలగనుంది. రూ.22500 కోట్లతో ప్రతీ నియోజకవర్గానికి ఇందిరమ్మ ఇళ్లు 3500 చొప్పున మంజూరు కావడంతో జిల్లాలో నిర్మాణ పనులు మొదలయ్యే అవకాశం ఉంది. వ్యవసాయ శాఖకు ఈ బడ్జెట్‌లో రూ.24,439కోట్లు ప్రతిపాదిస్తూ, ఆయిల్ ఫాం రైతులకు సబ్సిడీ, యంత్రాల సబ్సిడీపై జిల్లా రైతులకు అందే అవకాశం ఉంది. 119నియోజకవర్గాల్లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లు ఏర్పాటు చేస్తే జిల్లాలో మూడు చోట్ల యువతకు ఉపయోగపడున్నాయి. ఇక మహిళా సంఘ సభ్యులకు రుణ బీమా రూ.2లక్షల నుంచి రూ.10లక్షలకు పెంపుతో జిల్లాలోని సభ్యులకు మేలు జరగనుంది. ఇక గిరిజనుల కోసం 'ఇందిరా గిరి జల వికాసం' కింద ఏడు రైతులకు పంపుసెట్లు అందించి సాగుకు తోడ్పడనుంది. హైబ్రిడ్ అన్యూటీ మోడల్ పద్ధతిలో 2028వరకు రాష్ట్రంలో మొత్తం 17000కిలోమీటర్ల మేర గ్రామీణ రోడ్లు బాగు చేస్తే, జిల్లాలోని రోడ్లకు మోక్షం కలిగే అవకాశం ఉంది. ఉమ్మడి జిల్లా ఎకో టూరిజం పరిధిలో ఉండడంతో పర్యావరణ హితంగా అభివృద్ధి చేస్తామని బడ్జెట్‌లో ప్రకటించారు.

**ఆసిఫాబాద్ :** రాష్ట్ర ప్రభుత్వం 2025 - 26 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో జిల్లాకు నిరాశే ఎదురైంది. గతేడాది మాదిరి ఈసారి కూడా అరకొర నిధులే కేటాయించారు. వ్యవసాయ రంగానికి పెద్దపీట వేసిన ఆర్థికశాఖ మంత్రి భట్టి విక్రమార్క.. జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులు, కాల్వల నిర్మాణంపై మాత్రం దృష్టి సారించలేదు. ప్రధాన సాగునీటి ప్రాజెక్టుల అభివృద్ధికి అధికారులు ప్రతిపాదనలు పంపించినా ఆశించిన కేటాయింపులు జరగలేదు. ఎస్సీ, బీసీ, మైనార్టీ వర్గాలకు సంక్షేమ పథకాల ద్వారా మేలు జరగనుంది. గిరిజన జనాభా అధికంగా ఉండటంతో పోడు రైతులకు పంపుసెట్లు అందించేందుకు ప్రవేశపెట్టిన గిరి జల వికాసం పథకం ప్రయోజనకరంగా మారనుంది.

రైతు భరోసా పథకం కింద పెట్టుబడి సాయం ఎకరాకు రూ.12 వేలు అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. రైతు రుణమాఫీ కింద జిల్లాలో 51,523 మంది రైతులకు రూ.465.84 కోట్లు అందించారు. అభయహస్తం ఆరు గ్యారంటీ పథకాలు కొనసాగిస్తున్నట్లు ప్రకటించినా స్పష్టమైన బడ్జెట్ కేటాయింపులు లేవు. మహాలక్ష్మి పథకం కింద జిల్లాలో ప్రతిరోజూ సుమారు 26 వేల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేస్తున్నట్లు అంచనా.. ఉచిత వంట గ్యాస్ పథకం కింద జిల్లాలో 73 వేల మందికి రూ.500కే గ్యాస్ సిలిండర్లు సరఫరా చేస్తున్నారు. గృహజ్యోతి పథకం కింద జిల్లాలో 69,636 మందికి ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నారు. ఇందుకోసం ప్రభుత్వం ప్రతినెలా రూ.2,146 కోట్లు చెల్లిస్తోంది. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ కింద ఆసిఫాబాద్ నియోజకవర్గంలో సమీకృత గురుకుల పాఠశాల ఏర్పాటు చేయనున్నారు. విద్యారంగానికి కనీసం 15 శాతం నిధులు కేటాయించాల్సి ఉండగా, తాజా బడ్జెట్లో 7.57 శాతం నిధులు కేటాయించడంపై విద్యార్థి సంఘాలు పెదవి విరుస్తున్నాయి. జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులకు బడ్జెట్లో రూ.63.29 కోట్లు కేటాయించారు. కుమురంభీం ప్రాజెక్టుకు రూ.24.44 కోట్లు(కేంద్ర, రాష్ట్ర పథకాలు కలిపి), వట్టివాగు ప్రాజెక్టు రూ.4.75, జగన్నాథ్పూర్ ప్రాజెక్టు రూ.10.70 కోట్లు, ఎర్రవాగుప్రాజెక్టు(పీపీరావు)కు రూ.1.2 కోట్లు కేటాయించారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన హామీల్లో ఒక్కటైన ప్రాణహిత- చేవెళ్ల ప్రాజెక్టు నిర్మాణానికి బడ్జెట్లో కేవలం రూ.32.2 కోట్లు మాత్రమే కేటాయించారు. అరకొర నిధులతో పనులు ముందుకు సాగ డం అనుమానమే.. ఆశించిన నిధులు కేటాయించకపోవడంపై రైతులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ రంగానికి ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.24,439 కోట్లు కేటాయించారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు జిల్లాలో 1.10 లక్షల మంది రైతుభరోసా పథకం కింద లబ్ధి పొందనున్నారు. రైతుబీమా పథకం కింద గతేడాది జిల్లాలో 215 మంది రైతుల కుటుంబాలకు రూ. 10.75 కోట్లు అందించారు. రాష్ట్రవ్యాప్తంగా 2.5 లక్షల ఎకరాల్లో ఆయిల్‌ఫాం సాగు చేసేలా రైతులకు ప్రోత్సాహం అందించనున్నారు. రైతులకు టన్నుకు రూ.2 వేలు అదనంగా చెల్లించనున్నారు. పౌరసరఫరాల శాఖకు రాష్ట్ర బడ్జెట్‌లో రూ.5,734 కోట్లు కేటాయించగా, చౌకధరల దుకాణాల ద్వారా పేదలకు ఉచిత బియ్యం పంపిణీ కొనసాగనుంది. జిల్లాలో 1,39,782 మంది లబ్ధిదారులున్నారు.

### ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించే బడ్జెట్
### ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

రాష్ట్ర ఆర్థిక మంత్రి, ఉప ముఖ్య మంత్రి మల్లు బట్టి విక్రమార్క బుధవారం అసెంబ్లీ లో ప్రవేశ పెట్టిన వార్షిక బడ్జెట్ రాష్ట్రంలో సబ్బండ వర్గాల ప్రజల అభివృద్ధికి బాటలు వేస్తుందని, అభివృద్ధి, సంక్షేమం, సూపరిపాలన ధ్యేయంగా రూపొందించిన సంక్షేమ బడ్జెట్ అని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. బడ్జెట్‌లో ప్రజా సంక్షేమం, అభివృద్ధికి పెద్ద పీట వేశారాని అయన అన్నారు. గిరిజన సంక్షేమానికి రూ. 17169 కోట్లు కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

### బీసీ సబ్‌ప్లాన్‌కు నిధులేవి..
### పాయల్ శంకర్ ఎమ్మెల్యే, ఆదిలాబాద్

బీసీ సబ్‌ప్లాన్‌కు నిధులు కేటాయించలేదు.. పంటల బీమాపై స్పష్టత లేదు.. పూర్తిస్థాయిలో రుణమాఫీ జరగడం లేదు. ఈ బడ్జెట్ అంకెలగారెడీ తప్పితే ఏమీ లేదు.

### ప్రతిపక్ష ఎమ్మెల్యేలున్న చోట వివక్ష
### కోవలక్ష్మి, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే

ప్రతిపక్ష ఎమ్మెల్యేలు ఉన్న చోట ప్రభుత్వం వివక్ష చూపుతుంది.. సీడీపీ నిధులు కూడా ఇవ్వడం లేదు. మేము ఉత్సవ విగ్రహాలుగా మారిపోయాం.



## గుంతలను తొలగించాలి

**వాంకిడి, మార్చి 19 (ప్రభాత సమాచారం)**
ఆసిఫాబాద్ వాంకిడి మండలం సరండి గ్రామానికి చెందిన రహదారి రోడ్డుకు కొన్ని చోట్ల ఇరువైపులా ప్రమాదపు గుంతలు అలుముకుని ఉన్నాయని గుంతల వల్ల వాహనదారులకు, ప్రజలకు ప్రమాదం పొంచి ఉందని జిల్లా సమాచార హక్కు రక్షణ చట్టం-2005 జాయింట్ సెక్రెటరీ కే సురేష్ ప్రశ్నించారు. ప్రయాణ సమయంలో సైడ్ తీసుకునేటప్పుడు పాదచారులకు, వాహనదారులకు ప్రమాదం పొంచి ఉందని అధికారులు స్పందించి ప్రమాదపు గుంతలను తొలగించాలని బుధవారం అధికారులను కోరారు.

## తాగునీటి ఇబ్బంది లేకుండా చూడాలి

**మామడ, మార్చి 19 (ప్రభాత సమాచారం)**
వేసవికాలం సమీపిస్తున్న దృష్ట్యా గ్రామాల్లో తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలని డీఎల్పీవో అజీజ్ ఖాన్ అన్నారు. బుధవారం మండలంలోని వెల్మర్తి గ్రామపంచాయతీ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించి, పారిశుద్ధ్యం లోపించకుండా చూడాలని అధికారులకు సూచించారు. నర్సరీలో పెరుగు తున్న మొక్కలకు ఎప్పటికప్పుడు నీరును అందించాల న్నారు.. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాములు, సిబ్బంది పాల్గొన్నారు.

### సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీని

## కలిసిన జిల్లా నాయకులు



**ఆసిఫాబాద్, మార్చి 19 (ప్రభాత సమాచారం)**
సీపీఎం పార్టీ రాష్ట్ర నూతన కార్యదర్శి జాన్ వెస్లీని బుధవారం సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జిల్లా నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలో ఉన్న పలు సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యే విధంగా చూడాలని కోరారు. జిల్లాలో ప్రధానంగా ప్రాజెక్టులకు పూర్తి స్థాయిలో నిధులు మంజూరు అయ్యే విధంగా చూసి జిల్లాలో రైతాంగాన్ని ఆదుకోవాలని, వైద్య పోస్టులను భర్తీ చేసే విధంగా చూడాలని కోరారు.

## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

**ఆదిలాబాద్, మార్చి 19 (ప్రభాత సమాచారం)**
బీసీలకు రిజర్వేషన్‌లను 42 శాతానికి పెంచుతూ అసెంబ్లీలో తీర్మానం చేయడం శుభ పరిణామమని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కంది శ్రీనివాస రెడ్డి అన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి ఆమోదం తెలపడం, దశాబ్దాల సమస్యకు పరిష్కారం చూపడంపై హర్షం వ్యక్తం చేశారు. బుధవారం బేల మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రుల ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేశారు.






# పదికి సన్నద్ధం

- ఉమ్మడి జిల్లాలో పది పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి
- రేపటి నుంచి పరీక్షలు ప్రారంభం
- పరీక్ష కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించిన విద్యాశాఖ అధికారులు
- వంద శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా విద్యాశాఖ కసరత్తు
- విద్యార్థులు భయం వీడితేనే విజయం..

**ఈ నెల 21 నుండి జరగబోయే పదో తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. 21 నుంచి ఏప్రిల్ 4వ వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. ఇందుకు విద్యార్థులకు అసౌకర్యం కలుగకుండా ముందస్తు చర్యలు తీసుకున్నారు. పరీక్ష నిర్వహకులు అప్రమత్తంగా ఉండి ఎటువంటి సంఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లు ఆదేశాలు జారీ చేశారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో గుంపులుగా తిరగడానికి అనుమతి లేదన్నారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో ఎలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలు, మైకులకు, డీజేలతో, ఊరేగింపులకు, ధర్నాలకు, ప్రచారాలకు అనుమతులు లేవని ఉమ్మడి జిల్లా ఎస్పీలు తెలిపారు.**

**ముథోల్, మార్చి 19 (ప్రభాత సమాచారం)**
టెన్త్ పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లుచే శారు. ఈ నెల 21 నుంచి పదో తరగతి వార్షిక పరీక్షలు జరుగనున్నాయి. జిల్లా వ్యాప్తంగా పరీక్షల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. 52 సెంటర్లలో 10106 మంది విద్యార్థులు పరీక్షలు రాయను న్నారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో గుంపులుగా తిరగడానికి అనుమతి లేద న్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 200 మీటర్ల వరకు ఎవరు గుమికూడి ఉండకుండా ఉండా లని అధికారులకు సూచించారు. కేంద్రాల పరిసర ప్రాంతాలలో ఎలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలు, మైకుల కు, డీజేలతో, ఊరేగింపులకు, ధర్నాలకు, ప్రచారాలకు అను మతులు లేవని తెలిపారు. పరీక్షా సమయంలో పరిసర ప్రాంతాలలో ఇంటర్నెట్ సెంటర్లు, జిరాక్స్ దుకాణాలను మూసివేసి ఉంచాలని తెలిపారు. పట్టణంలో విద్యార్థులకు ఎలాంటి ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ట్రాఫిక్ సిబ్బంది ద్వారా బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రశ్నాప త్రాలు అందజేయు క్రమంలో సరైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.
మంచిర్యాల జిల్లాలో 9,410 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాసేందుకు సన్నద్ధమవుతు న్నారని డీఈవో యాదయ్య తెలిపారు. జిల్లా మొత్తం 49 సెంటర్లలో విస్తృత ఏర్పాట్లు పూర్తి ఏర్పాట్లు జరుగుతున్నా యన్నారు. 49 మంది చీఫ్ సూపరింటెండెంట్లతో పాటు డిపార్ట్ మెంటల్ అధికారులు, నలుగురు కస్టోడియన్ అధి కారుల నియామకం కూడా జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ దీపక్ కుమార్ నేతృత్వంలో పోలీసు, రెవెన్యూ, విద్యాశాఖ అధికారులు ఏర్పాట్లలో ఉన్నట్లు తెలిపారు.
నిర్మల్ జిల్లాలో పదో తరగతి పరీక్షల నేపథ్యంలో పరీక్ష కేంద్రాల వద్ద మార్చి 21 నుండి ఏప్రిల్ 4 వరకు సెక్షన్ 163 బీఎన్ఎస్ఎస్ యాక్ట్ -2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ డా.జి. జానకి షర్మిల తెలిపారు. నిర్మల్ జిల్లాకేంద్రంలో బుధవారం మాట్లాడారు. 9129 మంది విద్యార్థులకు 47 పరీక్షా కేంద్రాలలో నిర్వహించే పదవ తరగతి పరీక్షల సందర్భంగా పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా ఉండరాదని సూచించారు. పరీక్షా కేం ద్రాల వద్ద సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డీజేలతో ఊరేగింపులు, ధర్నాలు, ప్రచారాలు నిర్వహించరాదని పేర్కొన్నారు. పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు మూసివే యాలని సూచించారు. పరీక్ష సమయంలో ఎలాంటి ఆటంకాలు కలుగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా సెక్షన్ 163 బీఎన్ఎస్-ఎస్ అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. అదేవిధంగా ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు తెలిపారు. ఎటు వంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు నిఘాను నియమించి సమాచారం సేకరించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

# ఉత్కంఠకు తెర



- క్షేమంగా తిరిగొచ్చిన సునీతా విలియమ్స్
- జాన్సన్ స్పేస్ సెంటర్‌కు తరలింపు
- ప్రముఖుల హర్షం

### ప్రధాని నరేంద్ర మోదీ..



సునీతా విలియమ్స్ భూమిపైకి సురక్షితంగా రావడాన్ని ప్రధాని నరేంద్ర మోదీ స్వాగతించారు. ఆమె ధైర్య, సాహసాలు అపరిమిత మానవ స్ఫూర్తికి నిదర్శనమన్నారు. సురక్షితంగా తిరిగొచ్చిన వ్యోమగాములంతా ఎంతో పట్టుదలను ప్రదర్శించారని కొనియాడారు. వీరి అచంచలమైన సంకల్పం లక్షలాది మందికి ఎప్పటికీ స్ఫూర్తినందిస్తూనే ఉంటుందని కొనియాడారు. వ్యోమగాములను భూమిపైకి సురక్షితంగా తీసుకువచ్చేందుకు ప్రయత్నించిన, ప్రార్థించిన ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. దేశం, ప్రపంచం గర్వించే సమయం అని ప్రధాని సంతోషం వ్యక్తం చేశారు.

**ఫ్లోరిడా:** 9 నెలల నిరీక్షణ తర్వాత భారతసం తతికి చెందిన వ్యోమగామి సునీతా విలియమ్స్ అంతరిక్షం నుంచి క్షేమంగా తిరిగి వచ్చారు. ఇన్నాళ్లుగా కొనసాగుతున్న ఉత్కంఠతకు తె రపడింది. ఆమె స్పేస్ ఎక్స్ డ్రాగన్ క్యాప్యూల్స్ బుధవారం ఉదయం 3.27 గంటలకు ఫ్లోరిడా తీరంలో సురక్షితంగా దిగింది. స్పేస్ క్యాప్సూల్ చుట్టూ డాల్ఫిన్లు తిరగడం కెమెరాల్లో రికార్డ య్యింది. వీటిపై పలువురు భిన్నవాదనలతో హర్షం వ్యక్తం చేశారు. ప్రమాదం లేదని రూఢీ చేసుకున్నాక సముద్రంలో నుంచి ప్రత్యేక నౌక ద్వారా స్పేస్ క్యాప్సూల్ ను బోటుపైకి తీసుకువ చ్చారు. అనంతరం 4.22 గంటల ప్రాంతంలో వ్యోమగాములు బయటికి వచ్చారు. అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఐఎస్) నుంచి సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్, నిక్ హేగ్, రోస్కోస్మోస్‌లు తిరిగొచ్చారు. వీరికి బోటులోనే ప్రాథమిక చికిత్స అందించారు. అనంతరం హ్యూస్టన్ లోని జాన్సన్ స్పేస్ సెంటర్ కు తరలించారు. ఇక్కడ వీరికి అన్ని రకాల వైద్య పరీక్షలను నిర్వహించ నున్నారు. వీరు భూమిపైకి చేరుకునేందుకు 17 గంటల సుదీర్ఘ సమయం పట్టింది. డ్రాగన్ క్యా ప్సూల్ గంటకు 17 వేల మైళ్ల వేగంతో భూమి వాతావరణంలోకి ప్రవేశించి కొన్ని నిమిషాల వ్యవధిలోనే పారాచూట్ ల సహాయంతో వేగాన్ని గణనీయంగా తగ్గించగలిగారు.

**9 నెలలు ఏం చేశారు..**
2024 జూన్ 5న ఎనిమిది రోజుల ప్రయాణం కోసం అంతరిక్ష యాత్రకు వెళ్లిన సునీతా విలియమ్స్, బుల్ విల్మోర్ లు 286 రోజుల పాటు అంతరిక్షంలోనే గడపాల్సి వచ్చింది. ఈ సమయంలో విలియమ్స్ 150 ప్రయోగాల్లో పాలుపంచుకున్నారు. 900 గంటల పాటు శాస్త్రీయ పరిశోధనలు నిర్వ హించారు. స్టేషన్ చుట్టూ 16 సార్లు సంచ రించారు. 4500 సార్లు భూమిని చుట్టేశా రు. అంతేగాక అంతరిక్షంలో 62 గంటల 9 నిమిషాల పాటు అంతరిక్షంలో నడిచి రికార్డు సృష్టించారు. ఆహారం కొరతతో బరువు తగ్గలేదు వ్యోమ గాములపై ఐఎస్ఐఎస్ తొమ్మిది నెలలు అంతరిక్షంలో గడిపి సునీతా విలి యమ్స్, బుచ్ విల్మోర్ లు రికార్డులు సృష్టించారు. అయితే ఈ సందర్భంగా వారికి ఆహారం కొరత ఏర్పడినా ఉన్న ఆహారాన్నే సద్వినియోగం చేసుకున్నారు. దీంతో బరువు తగ్గారు. వ్యోమగాములు బరువు తగ్గేందుకు ఆహారం కొరత కాదని ఐఎస్ చెబుతున్నది. ఒక వ్యోమగామికి రోజు 3.8 పౌండ్ల ఆహారం అందిస్తుంది. ఒకవేళ మిషన్ పొడిగించాల్సి వస్తే అదనపు సామాగ్రి అందుబాటులో ఉంటుందని తెలిపింది. భూమికి 409 కి.మీ. దూరంలో ఉన్న ఈ ఐఎస్ఐఎస్‌ను అమెరికా-రష్యాలు సంయు క్తంగా నిర్వహిస్తున్నాయి.

# అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం అందించాలి



- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్
- ఇంద్రవెల్లి, ఉట్నూర్ పోలీస్ స్టేషన్ల తనిఖీ
- నాగోబా ఆలయాన్ని దర్శించిన జిల్లా ఎస్పీ
- ఆదివాసీలతో మమేకమై విధులను నిర్వర్తించాలి
- పోలీస్ స్టేషన్ రికార్డులను, సిబ్బంది విధులను పరిశీలించిన జిల్లా ఎస్పీ

**ఇంద్రవెల్లి, మార్చి 19 (ప్రభాత సమాచారం)**

మంగళవారం ఆదిలాబాద్ జిల్లాలోని ఇంద్రవెల్లి ఉట్నూర్ పోలీస్ స్టేషన్లో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పరిశీలించారు. ఈ సందర్భంగా మొదటగా ఇరువురి పోలీస్ స్టేషన్ల అధికారులు జిల్లా ఎస్పీకి పూల మొక్క అందజేసి స్వాగతం పలికి, సిబ్బంది ని పరిచయం చేశారు. తదుపరి ఇరు పోలీస్ స్టేషన్ల పరిసరాలను పరిశీలించి పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న చిల్డ్రన్ పార్కులను పోలీసు కుటుంబ సభ్యులు పిల్లలు వినియోగించుకోవాలని తెలిపారు. పోలీస్ స్టేషన్లో భారీగా ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు నమోదు కాకుండా చూడాలన్నారు. ప్రజలకు విరివిగా సైబర్ క్రైమ్, బాల్య వివాహాలు, గంజాయి వల్ల కలిగే అనర్ధాల పై అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తూ చైతన్య పరచాలని సూచించారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారుల రోడ్డు ప్రమాదాలను నివారించడానికి యువతకు కళాశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి రోడ్డుపై తీసుకునే జాగ్రత్తలను వివరించాలని, ప్రతిరోజు సాయంత్రం సమయంలో ప్రత్యేకంగా డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించాలని సూచించారు. గంజాయి పండించడం, సేవించడం, కలిగి ఉండడం, వ్యాపారం చేయడం చట్టరీత్యా నేరమని, అతిక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ఆదివాసీలతో ప్రతిరోజు మమేకమైతు గ్రామాలను సందర్శిస్తూ విధులను నిర్వర్తించాలని సూచించారు. తదుపరి ఆదివాసీల ఆరాధ్య దైవం నాగోబా ఆలయాన్ని సందర్శించి పూజాది కార్యక్రమాలను నిర్వహించారు. మేస్రం వంశీయుల ఆచారాలను, ఆలయ చరిత్రను, ఆలయ పరిసరాలను



సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్లో ఉన్న అనవసర వాహనాలను చట్ట ప్రకారం తీసుకోవాల్సిన చర్యలను తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ ఎఎస్పీ కాజల్ సింగ్ ఐపీఎస్, ఉట్నూర్ సిఐ జి మొగిలి, ఎస్సైలు డి సునీల్, మనోహర్, పి ఎస్ ఐలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య కేంద్రాలకు జాతీయ నాణ్యత ప్రమాణాల సర్టిఫికెట్



**నిర్మల్, మార్చి 19 (ప్రభాత సమాచారం)**

జిల్లాలోని నాలుగు ప్రభుత్వ ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలకు జాతీయ నాణ్యత ప్రమాణాల సర్టిఫికెట్ లభించింది. ఈ మేరకు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆరోగ్య కేంద్రాల వైద్యులు, సిబ్బందికి కలెక్టర్ అభినందనలు తెలియజేశారు. జిల్లాలోని సారంగాపూర్ మండలంచించోలి(బి) లక్ష్మణచందా మండలం మల్లాపూర్, ముధోల్ మండలం తరోడ, బాసర మండలంలోని కౌట నాలుగు ఆరోగ్య కేంద్రాలకు ఈ జాతీయ నాణ్యత ప్రమాణాల సర్టిఫికెట్లు లభించినట్లు తెలిపారు. జాతీయ స్థాయి బృందం అన్ని ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలను సందర్శించి, పలునాణ్యత ప్రమాణా లను బేరీజు వేసి ఉత్తమ నాణ్యత ప్రమాణాలు గల ఆరో గ్య కేంద్రాలుగా గుర్తింపును ఇచ్చినట్లు తెలిపారు. ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ అన్ని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలు తమ



పనితీరు కనబరిచి భవిష్యత్తులో మరిన్ని ప్రోత్సాహకాలు, అవార్డులు అందుకోవాలని కలెక్టర్ తెలిపారు.

విలేకరులు కావలెను
ప్రభాత సమాచారం
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ప్రభాత సమాచారం తెలుగు దినపత్రికకు ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పని చేయుటకు జిల్లాల వారిగా సాఫ్ట్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారిగా ఆర్సీ ఇన్‌చార్జీలు, మండలాల వారిగా విలేకరు కావలెను.
ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి
9440977660, 9110718194
PRABHATHASAMACHARAM.COM
TELANGANA TELUGU DAILY

# సిమెంట్ ఫ్యాక్టరీ భూ నిర్వాసితులకు న్యాయం చేస్తాం



## ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజార్షి షా

**ఆదిలాబాద్, మార్చి 19 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ రూరల్ మండలంలో నిర్మించనున్న రేణుక సిమెంట్ ఫ్యాక్టరీ భూ నిర్వాసితులకు ఆరు నెలల్లో న్యాయం జరిగేలా చూస్తామని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజార్షి షా స్పష్టం చేశారు. ఢిల్లీలో ఎన్సిఎస్టీ కార్యాలయంలో ఈ నెల నిర్వహించిన సమావేశంలో జాతీయ ట్రైబల్ కమిషన్ సభ్యులు సూచించిన మేరకు బుధవారం ఆదిలాబాద్ కలెక్టర్ రేణుక సిమెంటు యాజమాన్య ప్రతినిధులను పిలిపించి కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో రామాయి, రాంపూర్ గ్రామ భూనిర్వాసితులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రేణుక సిమెంటు ప్రతినిధులు ఫ్యాక్టరీ నిర్మాణం 6 నెలల్లో ప్రారంభం చేస్తారని తెలియజేయడం పై హర్షిస్తున్నాం అన్నారు. ఈ మేరకు రేణుక సిమెంటు కోసం భూములు కోల్పోయిన వారికి సిమెంట ఫ్యాక్టరీలో ఉద్యోగాలు మొదటి ప్రాధాన్యతతో ఇవ్వాలని నిర్ణయించారు. దీంతో మాజీ ఉమ్మడి జిల్లా జడ్పీ చైర్మన్ సుహాసిని రెడ్డి మాట్లాడుతూ తాము చేసిన పోరాటాల వల్ల రేణుక సిమెంట్ వారి మీద ఒత్తిడి పెరిగి ఫ్యాక్టరీ ఏర్పాటు అవుతున్నదని అన్నారు. ఈ సమావేశంలో ట్రెయినీ కలెక్టర్, ఆర్డీవో వినోద్ కుమార్, రేణుక సిమెంట్ ప్రతినిధులు, రామాయి భూనిర్వాసితులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి ఆలయంలో రెండు

# రోజులు ప్రత్యేక పూజలు

**ముథోల్, మార్చి 19 (ప్రభాత సమాచారం)**



బాసర సరస్వతి అమ్మవారికి రెండు రోజుల పాటు విశేష పూజలు నిర్వహిస్తామని బుధవారం వేద పండితుడు అంకుశ్ తెలిపారు. శుక్రవారం, వేద పండితులతో మహారుద్ర సహిత అష్టోత్తర పారాయణం, వొద్దిపర్తి శ్రీనిధి బృందంతో భరత నాట్య ప్రదర్శన ఉంటుందన్నారు. బ్రహ్మశ్రీ పురాణం మహేశ్వరశర్మతో లలితా వైభవ ప్రవచనం, మంగళవాయిద్యాలతో శ్రీ మాధవానంద స్వామికి పాదపూజ చేపట్టనున్నారు. శనివారం భక్తులకు ఆశీర్వచనం, అన్నదానం నిర్వహిస్తారు.

## ఎస్సీ, వర్గీకరణ, బీసీ రిజర్వేషన్

# చారిత్రాత్మక నిర్ణయం

## నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు



**నిర్మల్, మార్చి 19 (ప్రభాత సమాచారం)**

రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించడం, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయడం కాంగ్రెస్ పార్టీ తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయమని డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు అన్నారు. బీసీ రిజర్వేషన్ లు, ఎస్సీ వర్గీకరణ బిల్లుకు బుధవారం శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదం తెలపడాన్ని హర్షిస్తూ నిర్మల్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు దామోదర రాజనర్సింహ, సీతక్క, పొన్నం ప్రభాకర్ గౌడ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం శ్రీ హరిరావు తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ కామారెడ్డి సభలో బీసీ డిక్లరేషన్ చేస్తానని హామీ ఇచ్చి దేశంలోనే మొట్ట మొదటిసారిగా తెలంగాణ రాష్ట్రంలో బీసీ కులగణన చేపట్టి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు వెలువరించిన అనంతరం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏడు నెలల్లో శాసన సభలో చేయాల్సిన ప్రక్రియను పూర్తి చేసిందని చెప్పారు.అంతేకాకుండా 30 ఏళ్లుగా వర్గీకరణ కోసం జరుగుతున్న పోరాటానికి న్యాయం లభించినట్లైందని ఆయన అభిప్రాయపడ్డారు. దేశంలోని అన్ని రాష్ట్రాల్లో బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు నందెడపు చిన్ను,బార్ అసోసియేషన్ అధ్యక్షులు అల్లూరి మల్లారెడ్డి, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు అల్లూరి కృష్ణవేణి, కౌన్సిలర్లు కత్తి నరేందర్, సముందర్ పల్లి రాజు, రామకృష్ణ, దర్శనం చిన్నయ్య, ఆలయ కమిటీ చైర్మన్ లు గంగోని భూరాజ్, కొండ శ్రీనివాస్, కొడుకుల శ్రీకాంత్ కొండ్రు రామ్ రెడ్డి, గాజుల రవి కుమార్,అయ్యన్నగారి పోశెట్టి, బండిశీల సాగర్, చిరంజీవి. నరేందర్,కత్తి సురేష్, కత్తి విష్ణు, బండి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దలసభలో 'పెద్ద'గా నిర్మల్ వాసి

**నిర్మల్, మార్చి 19 (ప్రభాత సమాచారం)**

రాజ్యసభలోకి అడుగుపెట్టి తొలి గుర్తింపు దక్కించుకున్న నిర్మల్ బిడ్డ సిర్గాపూర్ నిరంజన్ రెడ్డి అదే పెద్దలసభకు 'పెద్ద'గా వ్యవహరించి జిల్లాపేరు దేశవ్యాప్తంగా చర్చించుకునేలా చేశారు. దిలావర్పూర్ మండలం సిర్గాపూర్‌కు చెందిన నిరంజన్ రెడ్డి దేశంలోనే ప్రముఖ న్యాయవాదిగా పేరొందారు. వైస్సార్ కాంగ్రెస్ నుంచి ఆయన రాజ్యసభ సభ్యుడిగా కొనసాగుతున్నారు. రాజ్యసభలో ప్యానెల్ డిప్యూటీ చైర్మన్‌గా ఉన్న నిరంజన్ రెడ్డి మంగళవారం జరిగిన సమావేశాల్లో తన బాధ్యతలను నిర్వర్తించారు. పెద్దల సభగా గుర్తింపు పొందిన రాజ్యసభకు 'పెద్ద'గా తాను వ్యవహరించిన తీరును అందరూ ప్రశంసించారు. జిల్లావాసికి అరుదైన గుర్తింపు దక్కడంపై స్థానికులు హర్షం వ్యక్తంచేస్తున్నారు.